
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 06, జనవరి 2026 16 పేజీలు



16 లో..

## సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



2 లో..

# ఖాజీపేటలో జాతీయ స్థాయి.. ఖో ఖో పోటీలు

హాజరు కానున్న సీఎం రేవంత్

5 రోజుల పాటు పోటీలు

29 రాష్ట్రాల నుంచి 79 జట్ల హాజరు

నగరం అంతా క్రీడాకారులతో సందడి

క్రీడాకారులకు ఏర్పాట్లు పూర్తి

హాజరుకానున్న 1500 మంది క్రీడాకారులు

500 మంది టెక్నికల్ అఫీషియల్స్, అధికారులు

హన్మకొండ బ్యూరో.జనవరి 5. (ప్రభాతవార్త) : భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు కాజీపేటలోని రైల్వే స్టేడియంలో అట్టహాసంగా 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించను న్నామని తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘ అధ్యక్షులు,రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.కాజీపేట రైల్వే స్టేడియంలో సోమవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి నాతీ కృష్ణమూర్తి తో కలిసి మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సీనియర్స్ మహిళలు పురుషుల ఖోఖో పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రైల్వే, ఎయిర్పోర్ట్ అథారిటీ, ఆల్ ఇండియా పోలీస్, కేంద్ర బెటాలియన్స్ నుంచి 40 పురుషుల జట్లు 39 మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే స్టేడియంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలను పగలు రాత్రి నిర్వహించేందుకు గాను



2 లో..

# ప్రశాంతతకు చిరునామా.. పలిమెల ప్రకృతి రమణీయత



చారిత్రక నేపథ్యం కలిగిన పలిమెల మండలం..

సహజ సౌందర్యంతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పలిమెల

జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన మండలం

గోదావరి తీరాన పలిమెల..ప్రకృతి ప్రేమికుల పాలిట నిలయం..!

కాకతీయుల కాలం నాటి సాగునీటి వనరులు, నేటికీ వ్యవసాయమే ప్రాధాన్యం

అడవులు, పచ్చని పొలాలు, ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ

పలిమెల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భుపాలపల్లి జిల్లా పలిమెల మండలం తన చారిత్రక నేపథ్యం, సహజ సౌందర్యం మరియు సంప్రదాయ గ్రామీణ జీవన విధానంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. కాకతీయుల కాలం నుంచే వ్యవసాయానికి అనుకూలమైన ఈ ప్రాంతం, చెరువులు మరియు వాగులతో సాగునీటి వనరులను పెంపొందించుకుంది. చుట్టూ



16 లో..

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజలను కలెక్టర్ అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్‌లతో కలసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతసోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉన్నానని కంబాలపల్లి

## ఖాజిపేటలో జాతీయస్థాయి ఖో ఖో పోటీలు

(మొదటి పేజీ తరువాయి..)

భారీ ఎత్తున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే కోకోకిల ప్రపంచ స్థాయి క్రీడగా మారిందని ఈ గ్రామీణ క్రీడ ఇప్పుడు మ్యాట్లపైకి వచ్చిందన్నారు. ఈ పోటీలను మ్యాట్లపై నిర్వహించేందుకు గాను 4 సింథటిక్ కోర్టులను, 2 క్లే కోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో పాటు అధికారులు అందరికీ కూడా 7 రోజులపాటు ఉచిత భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులకు రామన్ హై స్కూల్, ఎం జె పి హై స్కూల్, నారాయణ జూనియర్ కళాశాల, అక్షర హై స్కూల్ లలో పురుష క్రీడాకారులకు తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల, మాస్టర్ జి ఉన్నత పాఠశాల, బిషప్ బి వేట హై స్కూల్, రామప్ప పోలీస్ అకాడమీ, రైల్వే ట్రైనింగ్ సెంటర్, జెఎన్ఎస్ హనుమకొండ, రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో వసతి ఏర్పాటు చేశామన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల నుంచి హాజరవుతున్న రాష్ట్ర సంఘాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, ఫెడరేషన్ సభ్యులకు హరిత, ల్యాండ్ మార్క్, ఆఫీసర్స్ క్లబ్, రైల్వే గెస్ట్ హౌస్ లలో వసతి ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఈనెల 11వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పోటీలను ఘనంగా ప్రారంభించనున్నామన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యేందుకు అవకాశాలున్నాయన్నారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు కైలాస్ యాదవ్, పోటీల నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, జిల్లా ఖోఖో సంఘ ఉపాధ్యక్షులు కుసుమ సదానందం, సంయక్త కార్యదర్శి. ఎం రమణ, రాజారపు రమేష్, శ్రీనివాస్, తెలంగాణ ఖోఖో సంఘ రెఫ్రిజ్ బోర్డ్ కన్వీనర్ వి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## రేపు కేటిఆర్ ఖమ్మం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### 1000 బైక్ ర్యాలీతో కేటీఆర్‌కు స్వాగతం - పువ్వాడ ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :

మాజీ మంత్రి, కార్మిక పక్షపాతి, పువ్వాడ అజయ్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం 7వ తేదీన ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఘన స్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారుఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కేటీఆర్ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎస్ఎన్ఆర్ – బీజీఎన్ఆర్ ఎలివేటెడ్ రోడ్డుపైకి చేరుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా సుమారు 1000 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకాలని నిర్ణయించినట్లు మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివరాలను సోమవారం ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ గారు వివరించారు. ఈ సమావేశంలో బీఆర్టీయూ ఖమ్మం జిల్లా నాయకులు ఎండి వై పాషా, సత్తార్ పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

## 'ప్రశాంతతకు చిరునామా.. పలిమెల ప్రకృతి రమణీయత'...

(మొదటి పేజీ తరువాయి..)



విస్తరించిన అడవులు, పచ్చని పొలాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి. గ్రామ దేవతల ఆలయాలు, శివాలయాలు ప్రజల విశ్వాసాలకు కేంద్రాలుగా నిలుస్తున్నాయి. వ్యవసాయం ప్రధాన వృత్తిగా, సరళమైన జీవన విధానంతో పలిమెల మండలం నేటికీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.

–చారిత్రక నేపథ్యం..

పలిమెల మండలం ప్రాచీన కాలం నుంచే వ్యవసాయానికి అనుకూలమైన ప్రాంతం. కాకతీయుల పాలన సమయంలో ఇక్కడ చెరువులు, సాగునీటి వనరులు అభివృద్ధి చెంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమయ్యాయి. తరువాత కుతుబ్ షాహీలు, నిజాం పాలనలోనూ ఈ ప్రాంతం తన గ్రామీణ సంస్కృతిని కాపాడుకుంటూ కొనసాగింది.



–పర్యాటక ఆకర్షణలు..

పలిమెల మండలం తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉంది. ఈ మండలం గోదావరి నది పరిసర ప్రాంతంలో ఉండటం వల్ల సహజ సౌందర్యంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కలిగి ఉంది. అడవులు, కొండలు, నదీ తీరాలు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పలిమెల మండలానికి సమీపంగా ప్రవహించే గోదావరి నది పర్యాటకులను ఆకర్షించే ప్రధాన కేంద్రం. నది తీర ప్రాంతంలో ఉదయం, సాయంత్రం సమయంలో కనిపించే దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. అలాగే ఇచ్చంపల్లి ప్రాజెక్టు ప్రాంతం కూడా ప్రకృతి ప్రేమికులకు ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న అడవులు, కొండలు పర్యాటకానికి అనుకూలంగా ఉంటాయి. ఈ మండలంలో విస్తరించిన అటవీ ప్రాంతాలు ట్రెక్కింగ్, ప్రకృతి పరిశీలనకు అవకాశం కల్పిస్తాయి. గ్రామీణ జీవన విధానం, స్థానిక పండుగలు, సంప్రదాయాలు గ్రామీణ పర్యాటకానికి ప్రోత్సాహం ఇస్తాయి. మొత్తంగా పలిమెల మండలం సహజ అందాలు, నది తీర దృశ్యాలు, ప్రశాంత వాతావరణంతో పర్యాటకులకు ఒక మంచి విశ్రాంతి కేంద్రంగా నిలుస్తోంది. ప్రభుత్వం గుర్తించి పలిమెల మండలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుతున్నారు. దేవాలయాలు – ఆధ్యాత్మిక విశ్వాసంఈ మండలంలోని ప్రజలు ఆధ్యాత్మిక భావాలతో జీవిస్తూ దేవాలయాలు, దేవతల పూజలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. గ్రామ జీవనంలో దేవాలయాలు ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ మండల ప్రజలు ముఖ్యంగా గ్రామ దేవతలను ఆరాధిస్తారు. పోచమ్మ, ఎల్లమ్మ, మారెమ్మ, మహంకాళి, దుర్గమ్మ వంటి దేవతలను గ్రామ రక్షక దేవతలుగా భావించి భక్తితో పూజిస్తారు. ప్రతి సంవత్సరం గ్రామాల్లో జాతరలు, బోనాలు ఘనంగా నిర్వహించి దేవతలకు నైవేద్యాలు సమర్పిస్తారు. మండలంలోని దేవాలయాలు మరియు ఆరాధ్య దేవతలు ప్రజల ఆధ్యాత్మిక జీవనానికి కేంద్రంగా నిలుస్తాయి. సంప్రదాయాలు, విశ్వాసాలు ఇక్కడి ప్రజల జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. సహజసిద్ధమైన ఉత్పత్తులుఈ ప్రాంతం గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉండటంతో సహజసిద్ధమైన వనరులు విస్తారంగా లభిస్తాయి. ఇవి ప్రజల జీవనోపాధికి, వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. పలిమెల మండలానికి ప్రధాన సహజ వనరు గోదావరి నది. ఈ నది తాగునీరు, సాగునీరు అందించడమే కాకుండా పశుపోషణకు కూడా తోడ్పడుతుంది. వర్షాకాలంలో వాగులు, వంకలు నీటితో నిండుతాయి. గోదావరి వరదల వల్ల ఏర్పడిన సారవంతమైన మట్టి వ్యవసాయానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఈ మట్టిలో వరి, పత్తి, మిరప వంటి పంటలు పండిస్తారు. ఈ మండలంలో విస్తారమైన అటవీ ప్రాంతాలు ఉన్నాయి. అడవుల్లో టేకు, వెదురు, చింత వంటి చెట్లు కనిపిస్తాయి. అటవీ ప్రాంతాల నుంచి తేనె, చింతపండు, ఔషధ మొక్కలు వంటి ఉప ఉత్పత్తులు లభిస్తాయి. పశుసంపద కూడా ఈ ప్రాంతంలో ఒక ముఖ్య వనరుగా నిలుస్తుంది. ఈ మండలం నీరు, అడవులు, సారవంతమైన మట్టి, పశుసంపద వంటి సహజసిద్ధమైన వనరులతో సంపన్నంగా ఉంది. ఈ వనరులను సంరక్షిస్తూ సమర్థవంతంగా వినియోగిస్తే మండలం మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రజల జీవన విధానంఈ మండలంలోని ప్రజల జీవన విధానం ప్రధానంగా ప్రకృతి మరియు వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. గ్రామీణ వాతావరణం, సంప్రదాయాలు ఇక్కడి ప్రజల జీవనశైలికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ మండలంలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా చేసుకుంటారు. వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలు పండిస్తారు. గోదావరి నది మరియు వర్షపు నీరు వ్యవసాయానికి సహకరిస్తాయి. కొందరు పశుపోషణ, కూలి పనులు, అటవీ ఉప ఉత్పత్తుల సేకరణపై ఆధారపడి జీవిస్తారు. పలిమెల మండల ప్రజలు సరళమైన జీవితం గడుపుతారు. కుటుంబ బంధాలు బలంగా ఉండి, ఒకరికొకరు సహాయపడే స్వభావం కనిపిస్తుంది. గ్రామ పండుగలు, జాతరలు, బోనాలు, బతుకమ్మ వంటి పండుగలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. సంప్రదాయ వేషధారణ, స్థానిక ఆహార అలవాట్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మొత్తంగా పలిమెల మండలంలోని ప్రజల జీవన విధానం శ్రమ, సహకారం, సంప్రదాయాలతో నిండినది. ఆధునిక మార్పులు వచ్చినప్పటికీ, గ్రామీణ విలువలను కాపాడుకుంటూ జీవనం సాగించడం ఇక్కడి ప్రజల ప్రత్యేకత. వ్యవసాయం ప్రధాన వృత్తి. సంప్రదాయాలు, పండుగలు, పరస్పర సహకారం పలిమెల ప్రజల జీవనానికి గుర్తులు.

## నిజాలను నిర్భయంగా రాసే దమ్మున్న పత్రిక వార్త

### క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త:



నిజాలను నిర్భయంగా రాస్తూ బాధితుల పక్షాన అండగా నిలుస్తున్న దమ్మున్న పత్రిక ఖివార్త పత్రికఖి అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రసంసించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్బి సీఐ శ్రీనివాస్ తో కలిసి 2026 నూతన సంవత్సర వార్తాపత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకొని అన్ని పత్రికల కంటే వేగంగా వార్తలను సేకరించి నిజనిర్ధారణ చేస్తూ అందరికీ అర్థమయ్యేలా కథనాలను ప్రచురిస్తూ సంచలనం సృష్టిస్తోందని అన్నారు. పాఠకులు సైతం వార్తాపత్రికను ఆదరిస్తున్నారని, నిరంతరం వార్తల సేకరణలో నిమగ్నమవుతున్న విలేకరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, నాగేశ్వరరావు, శేఖర్, వినోద్ పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బిపి, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రావాణా సౌకర్యం, మందులు, పారితోషకం అందిస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చిన్న పిల్లలకు టీకాలు పడే విధంగా చేయాలన్నారు. టిబి, క్యాన్సర్ వ్యాధుల సర్వే చేయాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, హెచ్ఈఓ సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్‌టి స్వప్న, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, ప్రభావతి, సునీత, సరిత, జయలక్ష్మి, ఆశాకార్యకర్తలు సరళ, శారద, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన లింగాపురం గ్రామస్తులు



చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త

ఎలాంటి విభేదాలున్న పక్కనపెట్టి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తామంటూ మరోసారి గ్రామస్తులు దాతలు మానవత్వం చాటుకొని ఆర్థికంగా భరోసా కల్పించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పల్లాటి సబిత ఇటీవలే ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో గ్రామస్తులుతో పాటు ఎంతోమంది దాతలను తీవ్రంగా కలిసివేసింది పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ 3వ వార్డు వాసులు, దాతలు, దయార్థ హృదయులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ముందుకు వచ్చారు. మొత్తం 2 లక్షల 75 వేల 620 రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి సోమవారం అందించారు. ఇప్పటివరకు పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు సహస్ర, దేవికలకు మొత్తం 4 లక్షల 24 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆపదలో ఉన్నవారికి తాము అండగా ఉన్నామంటూ ఇలా దాతలు గ్రామస్తులు స్పందించి ముందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు కాగా అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన వారందరికీ బాధిత కుటుంబం బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు



నల్లబెల్లి, జనవరి 05, ప్రభాతవార్త

ఉద్యానవన శాఖ సూచలు సలహాలతో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే అన్నదాతలు అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ రీసెర్చ్ సెంటర్ మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో మిరప పంట క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంటలను పరిశీలించడంతోపాటు మిరప పంటకు వచ్చే తెగుళ్ళకు సంబంధించిన నివారణ చర్యలను రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యానవన పంటలైనటువంటి ఆయిల్ ఫామ్. డ్రాగన్ ఫ్రూట్. అబాకడో వంటి పంటలను పండించడం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో లాభదాయకంగా ఉంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిఎం సత్యనారాయణ ఉద్యానవన అధికారి జ్యోతి మండల వ్యవసాయ అధికారి బన్న రజిత, హెచ్ ఈ ఓ త్రివేణి, ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్, స్థానిక సర్పంచ్ ఎరుకల స్వప్న నరేష్, స్థానిక రైతులతో పాటు లెంకాలపల్లి, రుద్రగూడెం, తదితర గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త



గడ్డి మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అలంకానిపేట గ్రామంలో చోటు చేసుకుంది. కొమ్ము ఉపేందర్ (35) అనే వ్యక్తి కూలి పని చేస్తూ, ఇతరుల వద్ద భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం జీవనం కొనసాగించేవాడు. ఇతని మీద గతంలో ఒక కేసు కలదు అట్టి కేసు కోర్టులో ఇంకా పరిష్కారం కాకపోవడం వలన, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది క్షనీకావేశంలో గత నెల 18న తన ఇంటి వద్ద సాయంత్రం సమయంలో తన వ్యవసాయానికి తీసుకువచ్చిన గడ్డి మందు తాగగా అతనిని చికిత్స గురించి తన భార్య, బంధువులు ఎంజీఎం, జనతా హాస్పిటల్ హనుమకొండలో, మహబూబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుచుండగా ఆదివారం సాయంత్రం మహబూబాబాద్ ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతూ మృతిచెందినాడు. అతని భార్య అయిన కొమ్ము మమత ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాసీ రకంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధి గార్లగడ్డతండా నుంచి అయోధ్యనగర్‌కు వేసిన తారురోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని తండావాసులు సోమవారం గ్రీవెన్ సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గార్లగడ్డతండా నుంచి అయోద్యనగర్ వరకు 2.5 కిలో మీటర్ల దూరం తారురోడ్డు నిర్మాణానికి ఐటిడిఎ ఏజెన్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరి కాగా రెండు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ ఐదు రోజుల క్రితం హడావుడిగా రాత్రి వేళ రోడ్డు నిర్మించారన్నారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వలన కాలితో తంతేనే రోడ్డు బిచ్చలు బిచ్చలుగా ఊసిపోతుందన్నారు. రూ కోటి ఇరవై లక్షలతో నిర్మించిన రోడ్డు నిర్మాణాన్ని ఎంతో నాణ్యతగా నిర్మించేందుకు శ్రద్ధ చూపాల్సిన సంబంధిత శాఖ ఏఈ, డీఈలు కాంట్రాక్టర్‌కు వంతా పాడుతూ నిధులను అడ్డగోలుగా ఖర్చు చేశారన్నారు. ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## నీట్ పరీక్షాకేంద్రాల్లో అన్నిమౌళికవసతులు కల్పించాలి

– ముందస్తుగా పరీక్షాకేంద్రాలు పరిశీలించాలి



– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నీట్‌పరీక్షా కేంద్రాలలో అన్నిమౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ పరీక్షలు 2026 నిర్వాహణపై సమన్వయ సమావేశం డిసిపి రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై విద్యాశాఖ అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. ఈ పరీక్షకై జిల్లాలో రెండు సెంటర్లు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను కేటాయించగా అందులో మొత్తం సుమారు 650మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మే 2026 సంవత్సరంలో నీట్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు, ఆటంకాలు రాకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌళిక వసతులు కల్పించి, సజావుగా పరీక్షలు జరిగే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. అలాగే ముందస్తుగా పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు సత్యమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య..

భూపాలపల్లి టౌన్, జనవరి 5, ప్రభాతవార్త:



ఆర్థిక సమస్యలతో హనుమ నగర్ కు చెందిన బొల్లవేణి పరశురాములు (42) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు మృతుడి తల్లి కొమరమ్మ తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు పరశురాములు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని ఈ క్రమంలో తన కోడలు గత నెల తన పుట్టింటికి వెళ్లిందని ఆర్థిక సమస్యలు ఎక్కువ అవ్వడంతో వాటిని తట్టుకోలేక తన నివాసం లో ఉన్నరాడికి ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి సంఘటనపై దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలి..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలోబేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196రూఫ్ దశలో 498, పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా, 645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి..

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ -ప్రజాదివాస్‌లో 15 ఫిర్యాదుల స్వీకరణ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీసిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా




## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

మహదేవపూర్, జనవరి 5, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన వేమునూరి రోహిత్(29) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో, జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకొని చనిపోయినట్లు మహదేవపూర్ ఎస్సై సాయి శశాంక్ సోమవారం తెలిపారు. మృతుడు రోహిత్ తల్లి వేమునూరు సుశీల ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహదేవపూర్‌లో జోరుగా ఎంపీఎల్ క్రికెట్ సంబరాలు

**-రెబల్ టీంపై పోలీస్ టీం ఘన విజయం..!**

**-ధాటిగా ఆడి 72 పరుగులు చేసిన టీజీఎస్పీ కానిస్టేబుల్ మణికంఠ**

**-హోరాహోరీ పోరులో గెలిచిన పోలీస్ ఎలెవన్..!**

మహదేవపూర్, జనవరి 5, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహదేవపూర్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానుల మధ్య విశేష ఉత్సాహాన్ని నింపుతోంది. స్థానిక క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కు మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన జట్లు పోటీపడుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజూ జరుగుతున్న మ్యాచ్‌లలో యువకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. హోరాహోరీగా సాగుతున్న పోరాటాలు, అద్భుతమైన బ్యాటింగ్, కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మ్యాచ్‌లు ఆసక్తికరంగా మారుతున్నాయి. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై ఆటగాళ్లకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు వేదిక లభించిందని నిర్వాహకులు తెలిపారు. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగే మ్యాచ్‌లతో మహదేవపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ మరింత ఉత్సాహంగా కొనసాగనుంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో భాగంగా మహదేవపూర్ పోలీస్, వర్సెస్ రెబల్ టీం వారి మధ్య జరిగిన పోటీలో మొత్తం 10 ఓవర్ల మ్యాచ్‌లో మహదేవపూర్ పోలీస్ టీం 135/6 రన్స్ సాధించగా, రెబల్ టీం 124/6 రన్స్ సాధించారు. అనంతరం పోలీస్ టీం 11 రన్స్ తేడాతో విజయం సాధించారు. పోలీస్ టీంలో టీజీఎస్పీ కానిస్టేబుల్ మణికంఠ 31 బాల్స్‌లో 72 రన్స్ వేసి కీలకపాత్ర పోషించారు.

## కాటారం కేజీబీవీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించుకున్నట్లు ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. రంగవల్లులు, భోగి మంటలు, భోగి పండ్లు, హరిదాసులు, బసవన్నలు, గొబ్బెమ్మలు, సకినాలు, గాలి పటాలు ఎగుర వేయడం లాంటివి జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు విజయ, స్వప్న, రాజమణి, శిరీష, మౌనిక, సుజాత, అరుణ, మహమాల, రాజేశ్వరి, లక్ష్మీ, నళిని, కవిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు తప్పవు

**జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధాని**

**చిట్యాలలో విద్యార్థులచే భారీ ర్యాలీ, మానవహారం**



చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనల ప్రకారం రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు తప్పవని జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధాని హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను భాగంగా సోమవారం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక హై స్కూల్ విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుండి వెంకట్రావుపల్లి ( సి) వరకు నిర్వహించిన ర్యాలీ , విద్యార్థులు చేసిన నినాదాలతో హోరెత్తింది. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధాని హాజరై మాట్లాడారు. రోడ్డు నిబంధనలను పాటించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు తప్పకుండా ఐఎస్ఐ ముద్ర ఉన్న హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పకుండా అమర్చుకోవాలని అన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలను నడిపితే చట్టరీత్యా నేరమని, పిల్లలకు వాహనాలను ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై హిట్ అండ్ రన్ కేసులో కఠిన శిక్షలు ఉంటాయని గుర్తు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాణాలకు ముప్పని హితవు పలికారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు కూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. గూడ్స్ వాహనాలలో ప్రయాణం ప్రమాదకరమని, ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లభించదని, ఎవరు కూడా గూడ్స్ వాహనాలలో ప్రయాణం



చేయకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే పరుగెత్త రాదని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లి వారి ప్రాణాలను కాపాడిన వారికి గోల్డెన్ అవర్ కింద పారితోషకం రూ 25 వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఈ బాధ్యతను తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని సకాలంలో ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాణాలు కాపాడిన వారిని గుడ్ సమారిటర్ గా గుర్తించి నగదు బహుమతితోపాటు, ప్రశంసా పత్రం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం నగదు పురస్కారంతోపాటు, ప్రశంసా పత్రాలను ఒకే వ్యక్తి ఏడాదిలో ఎన్నిసార్లు సహాయం అందించిన ప్రతిసారి వారి సేవలను గుర్తించి అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రధానంగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, రవాణా శాఖ ఏ ఎం వి ఐ లు సుందర్ లాల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనీస రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న పుట్ట మధు

**-కాటారంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం..**



కాటారం, జనవరి 5, ప్రభాతవార్త

కాటారం కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధుకర్ కాటారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశం పెట్టి అవగాహన లేని అసత్య ఆరోపణలు చేసినాడని కాటారంలో కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసత్య ఆరోపణలు చేస్తూ దళితుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. దళితుల మధ్య విద్వేషాలు సృష్టించడమే అంబేద్కర్ వాదం అని చెప్పి ప్రశ్నిస్తున్నామన్నారు. బహుజన వాదినని, అంబేద్కర్ వారసులమని చెప్పి ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. కాటారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని జాడి మహేశ్వరి ఓటమిని ప్రస్తావిస్తూ..మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్యపై అసత్య, నిరాధార ఆరోపణలు చేశాడన్నారు. మంథని నియోజకవర్గ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ వేరువేరు సమావేశాలలో ఒకే అంశంపై విభిన్న వాదనలు వినిపిస్తూ ప్రజలను ఓటర్లను అయోమయానికి గురి చేస్తున్నాడన్నారు. శ్రీధర్‌బాబు, శ్రీను బాబు డబ్బులు పంచి గెలిచారని, ఒక సందర్భంలో డబ్బులు పంచితే ఓట్లు వేయరు ప్రజాస్వామ్యమే ప్రజలే గెలుస్తారని, మరో సందర్భంలో వ్యాఖ్యానించడం నీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. యువతను రెచ్చగొట్టే విధంగా సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉద్యోగాల పేరిట అనవసర అసత్య ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారంగా ఒక పద్ధతిగా చట్టబద్ధంగా నియామకాలు జరుగుతాయన్నారు. అలాంటి ఉద్యోగాలకు నామినేషన్ పద్ధతిలో భర్తీ చేయరని, శ్రీధర్ బాబు ఉద్యోగాలు ఇవ్వడం లేదని యువతకు అని ఆరోపించడం అది తప్పని అన్నారు. ఉద్యోగాలు అన్నిటినీ విద్య నేర్చుకుని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిస్తే వచ్చేటివి, అంతేకానీ వెనక డోర్ నుంచి నియామకాలు జరిగేవి కావన్నారు. శ్రీధర్ బాబు ఉద్యోగానికి కావలసినటువంటి విద్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధి దిశగా పనిచేస్తూ పోతున్నారని, మీరు చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను ఖండిస్తూ శ్రీధర్ బాబు తరపున స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారన్నారే తప్ప ఎవరి ప్రోద్బలం లేదన్నారు. పుట్ట మధు మాట్లాడుతూ మీ కార్యకర్తలకు ఒక సందేశాన్ని ఇచ్చారని, మన ముని మానవులు కూడా శ్రీధర్ బాబుపై గెలవదని చెప్పినారన్నారు. ఇంతటి నిజాన్ని ఒప్పుకొని మీ కార్యకర్తలకు చెప్పినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. పుట్ట మధు ప్రతి విమర్శలో బ్రాహ్మణులపై అక్కసు వెళ్లగక్కుతూ బ్రాహ్మణజాతిని కించపరుస్తూ మాట్లాడుతున్నారని, కనుకనే మీపై ఫిర్యాదులు చేస్తున్నారే తప్ప మీరు చట్టపరిధిలో మాట్లాడితే ఎలాంటి ఫిర్యాదులు ఉండవని మీకు హితం చెబుతున్నామన్నారు. వ్యక్తిగతంగా సేవలు చేయడం లేదని చెప్పి ఆరోపణలు చేస్తున్నారని, వ్యవస్థలో సేవలు చేయిస్తారు తప్ప ఎవరు వ్యక్తిగతంగా చేయరు అందుకు సరిపడా ఆలయవరణంలో కూడా ఉండవన్నారు. మీరు చేసినటువంటి, చేస్తున్నటువంటి సేవలు ఎలాంటి ఆధారాలతో చేస్తున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు మానుకొని దళితులపై వివక్షత చూపకూడదని దళితుల మధ్యన కొట్లాటలు పెట్టించకూడదని మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, చిదినపల్లి సర్పంచి బాల్నే జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కొనరి భాస్కర్, కుమ్మరి అశోక్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, బీరెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు సేవలు అన్నదాతలు సద్వినియోగ పరచుకోవాలి

**నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను అన్నదాతలతోపాటు మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఏజీఎం ఎస్ మధు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంకును ఆయన సందర్శించారు. రికార్డుల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు బ్యాంకు ద్వారా తీసుకున్న వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు శాతం రాయితీ పొందవచ్చని ఆయన సూచించారు. గడువు తేదీలోపు బ్యాంకు సూచనల మేరకు రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు ద్వారా అధిక సదుపాయాలు పొందవచ్చు అన్నారు. నిర్దేశ గడువు దాటిన తర్వాత వ్యవసాయం చెల్లించినట్లయితే వారిపై అపరాధ రుసుము కింద రెండు శాతం వడ్డీ అదనంగా పడుతుందని దీంతో ఆర్థిక భారం ఏర్పడడమే కాక



సిబిల్ స్కోర్ దెబ్బతిని మరి ఏ బ్యాంకులో సైతం రుణం పొందే అవకాశం రాదని తెలిపారు. అన్నదాతలు ప్రభుత్వం కల్పించే బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. రైతులు ప్రైవేటు ఫైనాన్స్, బ్యాంకుల్లో రుణం తీసుకొని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఆయన సూచించారు. మన జిల్లా సహకార బ్యాంకులో డిపాజిట్లు చేసినట్లయితే 8.40 అధిక వడ్డీ ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ ఇస్తుందన్నారు. రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ సదుపాయాలతోపాటు లాకర్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రుణాలు అందించడమే కాక పౌల్ట్రీ ఫార్మ్స్ రంగం. నాటు కోళ్ల పెంపకం లాంటి చిన్న పరిశ్రమలకు సైతం రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకులో ఖాతాదారునిగా ఉన్న ప్రతి వ్యక్తికి పిఎం సురక్ష బీమా యోజన పథకం జీవనజ్యోతి బీమా యోజన పథకం వర్తిస్తుందన్నారు. కేంద్ర సహకార బ్యాంకులో కేవలం రూ.500/ రూపాయలతో ఖాతా ప్రారంభించే అవకాశం కల్పించబడిందన్నారు. ఇన్ని అవకాశాలు కల్పించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మండల ప్రజలు రైతులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎండి యాకుబ్ పాషా నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ కే విజయ్ కుమార్. ఫీల్డ్ ఆఫీసర్ టీ శోభన్ స్థానిక బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రధాని మోదీ ఫోటో పెట్టాలి

**నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బిజెపి శ్రేణులు సూపరిండెంట్ అభిద్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అందించే 14వ 15వ ఆర్థిక సంఘం ద్వారా నే జరుగుతుందని గ్రామ సీమలే



దేశానికి పట్టుకొమ్మలని గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలని నిరూపించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్న మహానుభావుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అలాంటి దేశాభివృద్ధి కోసం పాటుపడే ప్రధాని చిత్రపటాలను ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మహత్తర కార్యక్రమం కోసం సంబంధిత శాఖ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు. పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు. వల్లే పర్వతాలు. మండల నాయకులు మురికి మనోహర్ రావు. ఓదెల అశోక్, ఊటుకూరు చిరంజీవి, తిప్పారపు శివ, కొండ రమేష్, గుండెబోయిన నవీన్, జన్ను మధు, ఈర్ల రవి ,తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్‌కోర్సు ప్రారంభం

**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించిన సాఫ్ట్ స్కిల్స్ సర్టిఫికేట్ కోర్సును సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ పి. దినకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. సోమయ్య సమన్వయ కర్తగా కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం అకడమిక్ మార్కులే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు మరియు సాఫ్ట్ స్కిల్స్ కలిగి ఉండటం ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. ఇతరులతో




స్పష్టంగా, ప్రభావవంతంగా మాట్లాడటం ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా వినడం అలవడుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దినకర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమలోని భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి సాఫ్ట్ స్కిల్స్ వెన్నెముక వంటివని ఆత్మవిశ్వాసం పెరగడానికి ఉపాధి అవకాశాలు కల్పనకు నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఈ కోర్స్ ఉపయోగపడుతుందని ఆయన ఉదాహరణలతో వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎం. సోమ య్య మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ కోర్సును ఉచితంగా అందిస్తున్నామని, గత సంవత్సరం ఇదే విధంగా ట్యాలీలో ఉచిత కోర్స్ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసామని అదేవిధంగా ఈసారి కూడా సాఫ్ట్ స్కిల్స్ కోర్స్ ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ 30 రోజుల కోర్సులో భాగంగా వ్యక్తిత్వ వికాసం, టైమ్ మేనేజ్‌మెంట్ మరియు గ్రూప్ డిస్కషన్స్ వంటి అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం వైస్ ప్రిన్సిపాల్ డా బి. సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా కే. సత్యనారాయణ, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ ఎస్. కమలాకర్, డా భద్రు, గణేష్ డా పూర్ణచందర్ డా సంధ్య, రుద్రాణి, రజిత, గ్లోరీ మాధవి, నిజాం, సతీష్, రాకేష్ దివ్య, స్వప్న విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఆర్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త**

పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండలో సోమవారం ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి భూక్య రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలలో కెల్లా పెద్ద సంఘం పిఆర్టియు అని సమస్యల సాధనలో ముందుంటుందని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు మాలోత్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ వెంటనే రెండు డిఏలు ప్రకటించాలని పిఆర్సి అమలు



చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వా న్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి అంకం ప్రవీణ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి రవీంద్రనాథ్ రాష్ట్ర కార్యదర్శి రవి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్ ప్రభాకర్ మరియు మండల బాధ్యులు ఐలయ్య రామకృష్ణ వీరన్న బిక్షపతి అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ పిఎస్ హెడ్మాస్టర్స్ మనోహర్ దయాకర్ అదేవిధంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులంలో దోమల మందు పిచికారి





**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని పెద్ద కొర్పోల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో సోమవారం దోమల మందు పిచికారి చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అలంకాని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో గురుకులములోని అన్ని గదులతో పాటు పరిసర ప్రాంతాలలో దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాలను అరికట్టడం పారిశుధ్యం నిర్మూలించడం ఎంత ముఖ్యమనారు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారు అన్నారు ఈ కార్యక్రమంలో గురుకులం స్పెషల్ ఆఫీసర్ రజిత సిబ్బంది కరుణ ఆశా కార్యకర్త జ్యోతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని బాపునగర్ గ్రామంలో మిత్రుని కుటుంబానికి తోటి మిత్రు లు అండగా నిలిచారు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లం స్వరూప భర్త రమేష్ ఇటీవలే అకస్మాత్తుగా మృతి చెందారు. కాగా మృతుని కుమా రుడు మల్లం కిషోర్ మిత్రులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు సహాయంగా వారి కుటుంబా సభ్యు లకు ఒక క్వింటన్ బియ్యంతో పాటు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్ర మంలో కొర్ర మోహన్, శ్రీనివాస్, శ్రీ పాల్, భాస్కర్, లెనిన్, ప్రశాంత్, రఘు, రాజు, రాకేష్, అనిల్, రాజు, సుధాకర్, శ్రీను, దయాకర్, పాల్గొన్నా రు.

## హమాలీ కార్మికులకు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలి



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గుంపల్లి మునీశ్వర్ అన్నారు. చెన్నారావుపేటంలో ఎస్డబ్ల్యుసి గోదాం వద్ద సోమవారం కార్మికుల సమావేశం సాంబయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. గుంపెల్లి మునీశ్వరుడు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకుండా కేవలం తమ రెక్కల కష్టాన్ని నమ్ముకొని బ్రతుకుతున్నారని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి మంచిది కాదన్నారు. ఇప్పటికైనా హమాలీ కార్మికుల కోసం పార్లమెంటులో సమగ్ర సంక్షేమ చట్టాన్ని రూపొందించి ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ డబ్ల్యూ సి గోదాంలో పనిచేస్తున్న వారికి కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక శాఖ అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు పి సుధాకర్, ఏ రాజుకుమార్, లక్కకుమారస్వామి పాల్గొన్నారు.

## చాపలబండ సర్పంచ్ ప్రభుకు సన్మానం



**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**

ఇటీవల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన అల్లాటి ప్రభును సోమవారం ఆరెకుల సంఘం ఘనంగా శాలువాలతో సన్మాన్ణ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆరె కుల సంఘం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానన్నారు. సన్మానం చేసిన కుల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇటుకాల దేవేందర్, కోశాధికారి రంపీస సురేష్, ఉపాధ్యక్షులు రఘుశాల కర్ణాకర్, గౌరవ అధ్యక్షులు అల్లాటి రజింత్, రాజేశ్వర్‌రావు, బుర్గుల సుమన్, రంపీస దినేష్, సుమన్ రాజు పాల్గొన్నారు.

# జాతర అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సమ్మక్క,సారలమ్మ పగిడిద్ద రాజు, గోవిందరాజు గద్దెల ప్రాంతాల్లో గ్రిల్ పనుల పరిశీలన.**

**క్రమ పద్ధతిలో భక్తులను అనుమతించడంలో కీలక పాత్ర.**

**భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించడమే పోలీస్ లక్ష్యం.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మరి కొద్దీ రోజుల్లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు, గోవిందరాజు గద్దెల ప్రాంతాల్లో జరుగుతున్న గ్రిల్ పనుల పురోగతిని జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ పరిశీలించారు. గ్రిల్ పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంతంగా దర్శనం కల్పించేలా పనులు జరగాలని సూచించారు.అదేవిధంగా క్యూలైన్ గ్రిల్ పనులను కూడా పరిశీలించి, పనుల నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

# అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలి

**జాతర నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకమన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని, జాతర నిర్వహణలో జోనల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవార మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి జోనల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతర విజయవంతం చేయడంలో జోనల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, జోనల్ అధికారులు సెక్టర్ అధికారులతో కలిసి తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. జోనల్ అధికారులకు, సెక్టార్ అధికారులకు, వివిధ శాఖల అధికారులకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మూడు షిఫ్టులవారీగా అధికారులు విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా ప్రతి జోనల్ లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా , పారిశుద్ధ్య పనులు నిరంతరం జరిగేలా చూసుకోవాలని , భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్, జోనల్ అధికారులు, సెక్టార్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి బ్రిడ్జి పనుల పరిశీలన

**వేగంగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్.**



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.మేడారం జాతర సమయంలో భక్తులకు వాహన రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా బ్రిడ్జి పనులను అత్యంత సమర్థవంతంగా తక్కువ కాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులలైన జాతీయ రహదారి డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్ కు ఆదేశించారు. బ్రిడ్జి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు తాను స్వయంగా మళ్ళీ వస్తానని అలాగే స్థానిక సీఐ, ఎస్ఐ తరచూ పనుల స్థితిగతులను పరిశీలిస్తారని అలాగె తనకు ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి పనులను వేగంగా పూర్తిచేసేలా చూస్తూ, భక్తులకు సురక్షితంగా, సాఫీగా వాహన రాకపోకలు జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలియచేసారు.ఈ కార్యక్రమం లో జాతీయ రహదారి శాఖ డీఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్ ములుగు సి ఐ సురేష్ ప్రొబెషనరీ ఎస్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మేడారంలో రహదారి ఆక్రమణ దుకాణాల తొలగింపు

**స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, రహదారిలో రోడ్ ఆక్రమణ చేసి ఏర్పాటు చేసిన దుకాణాలను రహదారి నుంచి 12 అడుగుల దూరంలో తమ నిర్ణీత స్థానాలకు వెనక్కి మార్చే కార్యక్రమాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఏఎస్ జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ లు చేపట్టారు. అధికారులు వ్యాపారులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడి, మేడారం జాతర సమయంలో ఏర్పడే విపరీతమైన జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు.భక్తుల సురక్షిత రాకపోకలు, వాహనాల సాఫీగా నడిచేలా, భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నందున సాఫీగా నడిచేలా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. వ్యాపారులు అధికారుల సూచనలను అర్థం చేసుకొని సహకరించడంతో రహదారి విస్తరణ సక్రమంగా జరిగి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్గం సుగమమైంది.దీనిపై ఎస్పి స్థానిక పోలీస్ అధికారులకు రోడ్డు ఆక్రమణకు గురికాకుండా నిరంతరం తనిఖీ చేసేలాగున చర్యలు చేపడుతూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.



## ములుగు వార్త

# మేడారం మహా జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మేడారం సమ్మక్క సారక్క మహా జాతర ఆహ్వానాన్ని అందించిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ పూజారులు. ఈ సందర్భంగా మేడారం మహా జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన సీఎం.

# జాతర బందోబస్త్‌కు ఇతర జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం

**జాతర విజయవంతానికి పోలీసుల పాత్ర కీలకం.**

**ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలన్న ఎస్పి సుధీర్ రామనాధ్ కేకాన్ ఐపిఎస్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ అమలు కానున్నందున ప్రభుత్వం ఈ యొక్క జాతరను ప్రతిష్టత్మాకంగా తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.జాతరను విజయవంతం చేయడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని,ప్రతి అధికారి తన పనిని స్వయంగా బాధ్యతగా తీసుకొని, పూర్తి నిబద్ధతతో పనిచేసి స్పష్టమైన, మెరుగైన ఫలితాలు అందించాలని సూచించారు. సమిష్టి కృషితోనే మేడారం జాతరను ఘనవిజయంగా నిర్వహించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్, డీఎస్పీలు డి సి ఆర్ బి కిషోర్, డి ఎస్ పి ములుగు రవీందర్‌తో పాటు ఇతర డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన మర్రి రాజరత్నం

**కట్టంగూర్, జనవరి 5, ప్రభాతవార్త,** నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బడుగు చంద్రశేఖర్ ను కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి రాజారత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏటూరునాగారం వార్త

# వార్త పత్రిక ఎప్పుడు ప్రజల పక్షమే..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**
మేడారంలోని హరిత హోటల్ వేదికగా సోమవారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆవిష్కరించారు. మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో వార్త నూతన క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్, ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఏఎస్పి మన్సన్ బట్, ములుగు డిఎస్పి రవీందర్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఆవిష్కరించారు. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆరమ్ లచ్చు పటేల్ తాడ్వాయిలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. తమ చేతిలో మీదుగా వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక విషయం గర్వంగా చెప్పాలన్నారు.. వార్త దినపత్రిక కేవలం వార్తలను ప్రచురించే పత్రిక మాత్రమే కాదు, ప్రజల హృదయాల స్పందనను పట్టుకునే ఒక బాధ్యతాయుతమైన వేదిక అని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో ఎవరైనా బాధలో ఉంటే, వారి గొంతుగా నిలిచేది నిజమైన జర్నలిజం. అలాంటి జర్నలిజాన్ని వార్త దినపత్రిక నిబద్ధతతో కొనసాగి స్తోందని, పేదల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో వార్తాపత్రిక చూపుతున్న చిత్తశుద్ధి అభినందనీయమన్నారు. అనేక సమస్యలపై నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, నిజం వైపు నిలబడటం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిళ్లు ఉన్నా, ప్రలోభాలు ఎదురైనా, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం వార్త దినపత్రిక ప్రత్యేకత. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన సమాజాల సంస్కృతి, సంప్రదాయాలు, వారి హక్కుల కోసం ఈ పత్రిక చేస్తున్న అక్షర సమరం ప్రశంసనీయం అన్నారు.ఇలాంటి విలువలతో కూడిన పత్రికలు మరింత బలపడాలని,నిజాన్ని చెప్పే కలం ఎప్పుడూ తలవంచకూడదని, భవిష్యత్తులో కూడా వార్త దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమాజ మార్పుకు దోహదపడే శక్తిగా ముందుకు సాగుతున్న యాజమాన్యానికి, పత్రికాధిపతి గిరీష్ కుమార్ సంఘీ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ

### ఆరు మేకల మృతి

**నల్లబెల్లి జనవరి 5 ప్రభాతవార్త** జాతీయ రహదారిపై గుర్తు తెలవని వాహనం ఢీ కొట్టి 6 మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని అరవైయ్యపల్లి శివారు బిల్లా నాయక తండా సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితులు కథనం ప్రకారం.మండలంలోని అరవైయ్యపల్లి శివారు బిల్లా నాయక్ తండ గ్రామానికి చెందిన మాలోత్ శర్మ అనే వ్యక్తికి సంబంధించిన మేకలు మేత కోసం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జాతీయ రహదారిపై అతివేగంగా వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఈ మేకలు జాతీయ రహదారి దాటుతుండగా ఢీ కొట్టి వెళ్లిపోవడంతో 6 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి బాధితుడు మాలోతి శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు..మృతి చెందిన మేకల విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.



## ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధి కారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయానికి హాజరైన వెంటనే ఉదయం ఒకసారి, విధి నిర్వహణ పూర్తయ్యాక సాయంత్రం వెళ్లేటప్పుడు రెండోసారి బయోమెట్రిక్ యంత్రంలో హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను కొందరు సిబ్బంది బేఖాతరు చేస్తున్నట్లు గమనించామని, ఇకపై ఆధార్ ఆధారిత హాజరు నమోదు చేయని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగుల పనిదినాలు, హాజరు వివరాలు పూర్తిగా ఆధార్ ఆధారిత హాజరు డేటా ఆధారంగానే పరిగణనలోకి తీసు కుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి హాజరు విధానాలను ఆమోదించ బోమని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమయ పాలన, క్రమశిక్షణ, పనితీరు మెరుగుదల కోసం ఈ హాజరు విధానం అమలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితాలో అభ్యంతరాలను పరిశీలిస్తాం

### మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త:** మున్సిపాలిటీ ఓటర్ జాబితాలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికలు ఓటర్ జాబితా విషయమై అన్ని రాజకీయ పార్టీలతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఓటర్ జాబితా అస్తవ్యస్తంగా ఉందని ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు చెల్లా చెదరై ఇతర వార్డుల కు వెళ్లాయని దీనివల్ల ఓటర్లు తికమక పడుతు న్నారని ఓటర్ జాబితాలో సరి చేయాలన్నారు. దీనికి స్పందించిన కమిషనర్, పాత హద్దుల లిస్ట్ ప్రకారం ఓటర్ జాబితా ఈనెల 10లోపు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంటును, కుల ధ్రువీకరణ, నో డ్యూస్ పత్రాలను సిద్ధంగా ఉంచు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐ జి చరమంద రాజు, ఎస్సై బండి మోహన్ బాబు, నాయకులు తన్నీరు మల్లికార్జున రావు, గెల్లి రవి, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, కొండా హరీష్ గౌడ్, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం తది త ర నాయకులు పాల్గొన్నారు



## మేడారం జాతరకి గవర్నర్ కి ఆహ్వానం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



మేడారం జాతరను ఆహ్వానించిన మంత్రులు.ధనసరి అనసూయ సీతక్క,మంత్రి కొండ సురేఖ.ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగు శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకోవాలని రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండ సురేఖ, గిరిజన పూజారులు మేడారం జాతరకు గవర్నర్. జారులు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కోరారు. సోమవారం లోక్ భవన్ లో గవర్నర్ ను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో వీరస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. జనవరి05 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనరులను పనిలో పెట్టుకున్న వారిపై కేసు నమోదు

**హుజూర్ నగర్ క్రైమ్ ,జనవరి 05 , ప్రభాతవార్త :**
మైనర్ లను పనిలో పెట్టుకుని వారిచేత వెట్టి చాకిరీ చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు . ఎస్ ఐ వివరాల ప్రకారం ఆపరేషన్ స్మైల్ లో భాగంగా సోమవారం కోదాడ అసిస్టెంట్ సహాయ కమిషనర్ కార్మిక అధికారి తులసి రామ్, చైల్డ్ ప్రొటెక్షన్ టీం పోలీసులు సంయుక్తంగా హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం ఇటిక బట్టీలను తనిఖీ చేశారు . ఈ తనిఖీలల్లో చీకూరి నాగ సైదులు ఇటిక బట్టీలలో ఒక మైనర్ బాలిక , చీకూరి సాయి కి చెందిన ఇటిక బట్టీలలో మైనర్ లు పనిచేస్తుండటం గుర్తించినట్లు చెప్పారు. కార్మికశాఖ అదికారుల ఫిర్యాదు మేరకు ఇటిక బట్టీల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని ఎస్ ఐ అన్నారు. పిల్లలను పనిలో పెట్టుకునే యాజ మాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు .

## ఖాజిపేట లో జాతీయస్థాయి ఖో ఖో పోటీలు

**హాజరు కానున్న సీఎం రేవంత్..**

**.5 రోజుల పాటు పోటీలు.**

**..29 రాష్ట్రాల నుంచి 79 జట్ల హాజరు.**

**..నగరం అంతా క్రీడాకారులతో సందడి.**

**.క్రీడాకారులకు ఏర్పాట్లు పూర్తి...**

**.హాజరుకానున్న 1500 మంది క్రీడాకారులు..**

**. హన్మకొండ బ్యూరో.జనవరి 5.(ప్రభాత వార్త)**

భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు కాజీపేటలోని రైల్వే స్టేడియంలో అట్టహాసంగా 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించనున్నామని తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘ అధ్యక్షులు,రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.కాజీపేట రైల్వే స్టేడియంలో సోమవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి నాతీ కృష్ణమూర్తి తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సీనియర్స్ మహిళలు పురుషుల ఖోఖో పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు,రైల్వే,ఎయిర్పోర్ట్ అథారిటీ,ఆల్ ఇండియా పోలీస్,కేంద్ర బెటాలియన్స్ నుంచి 40 పురుషుల జట్లు 39 మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే స్టేడియంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలను పగలు రాత్రి నిర్వహించేందుకు గాను భారీ ఎత్తున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు



చేస్తున్నామన్నారు.అలాగే కోకోకిల ప్రపంచ స్థాయి క్రీడగా మారిందని ఈ గ్రామీణ క్రీడ ఇప్పుడు మ్యాట్లపైకి వచ్చిందన్నారు.ఈ పోటీలను మ్యాట్లపై నిర్వహించేందుకు గాను 4 సింథటిక్ కోర్టులను,2 క్లే కోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో పాటు అధికారులు అందరికీ కూడా 7 రోజులపాటు ఉచిత భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులకు రామన్ హై స్కూల్,ఎం జె పి హై స్కూల్,నారాయణ జూనియర్ కళాశాల,అక్షర హై స్కూల్ లలో పురుష క్రీడాకారులకు తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల,మాస్టర్ జి ఉన్నత పాఠశాల,బిషప్ బి వేట హై స్కూల్, రామప్ప పోలీస్ అకాడమీ,రైల్వే ట్రైనింగ్ సెంటర్,జెఎన్ఎస్ హనుమకొండ, రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో వసతి ఏర్పాటు చేశామన్నారు.ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు కైలాస్ యాదవ్,పోటీల నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి,జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్,జిల్లా ఖోఖో సంఘ ఉపాధ్యక్షులు కుసుమ సదానందం,సంయుక్త కార్యదర్శి.ఎం రమణ,రాజారపు రమేష్,శ్రీనివాస్,తెలంగాణ ఖోఖో సంఘ రెఫ్రిజ్ బోర్డ్ కన్వీనర్ వి సూర్యప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరపై ఆర్టీసీ ఉన్నత స్థాయి సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ జోన్ ఈడి పి. సోలమాన్**




**జనవరి 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర (జనవరి 2531) సమీపిస్తున్న తరుణంలో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్టిసి) సోమవారం 05/01/2025 నాడు వరంగల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ (జెడ్ ఎస్ టి సి) లో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది.ఈ సమావేశానికి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలోమన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఈడి సోలమాన్, రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాటు రాష్ట్రంలోని అన్ని డిపోలకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఎస్ డి ఎల్ ఎస్ మరియు సేఫ్టీ వార్డెన్లకు ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై కీలక దిశానిర్దేశం చేశారు. మేడారం జాతర-2026 సందర్భంగా భారీగా ప్రయాణికుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలోని అన్ని డిపోల సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ల, మరియు సేఫ్టీ వార్డెన్లు క్రింది సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు నియమించబడే డ్రైవర్లు మరియు కండక్టర్లు తప్పనిసరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేయాలి. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా, క్రమశిక్షణతో వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. మద్యం సేవించి విధులకు హాజరవడం, నిరక్ష ్యంగా డ్రైవింగ్ చేయడం వంటి అనుచిత ప్రవర్తనలకు శూన్య సహనం పాటించబడుతుందని స్పష్టంగా తెలియజేయాలి. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ఉండేందుకు, జిల్లా యంత్రాంగం, ట్రాఫిక్ పోలీస్ మరియు ఇతర శాఖలతో సమర్థవంతమైన సమన్వయం కొనసాగించాలి. విధుల్లో వాహనాలు నిలిచిపోవడం, ప్రమాదాలు లేదా ఇతర అసాధారణ సంఘటనలు జరిగిన వెంటనే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. మేడారం జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షి తమైన, సక్రమమైన మరియు సమయపాలనతో కూడిన రవాణా సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష ్యమని తెలపడం జరిగింది . ఈ సమావేశంలో పి. మహేష్ ,వరంగల్ డిప్యూటీరీజనల్ మేనేజర్(ఎం) , కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ), ఎం. మల్లేశయ్య, ఏటీఎం, డిపో మేనేజర్లు పి. అర్పిత, రవి చంద్ర, పి.ఓ శ్రీ పి. సైదులు మరియు ఎంప్లాయ్ బోర్డు మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## వీరభద్ర స్వామి జాతర సమీక్ష సమావేశం

**పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్ ా**

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**

**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ దర్శించుకొని గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమీక్షి ంచారు. బ్రహ్మోత్సవాల సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చెయ్యాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. ఆలయ ఈవో పి.కిషన్ రావు హైదరాబాద్ పనుల నిమిత్తం వెళ్లిన నేపథ్యంలో, కలెక్టర్ తన ఆదేశాలను



దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు, విద్యుత్ ఏడి రాజేశ్వరరావు, భీమదేవరపల్లి ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ ఎస్సై రాజు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన కాజీపేట ఏసిపి

**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రభాతవార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతర ఏర్పాట్లను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. జాతర ట్రాఫిక్ నియంత్రణ సంబంధించిన ఏర్పాట్ల గురించి సీఐ నుండి వివరాలను సేకరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రణాళిక తయారు చేశామని తెలిపారు. ఏసిపి వెంట భీమదేవరపల్లి తాసిల్దార్ రాజేష్ ,సిఐ పులి రమేష్ ,ముల్కనూర్ ఎస్సై రాజు, కాంగ్రెస్ నాయకులు పూదరి రవీందర్, ఆలయ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డికి మల్లన్న జాతర ఆహ్వానం

**ఐనవోలు,ప్రభాతవార్త**



ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 13 తేదీ నుండి అత్యంత వైభవంగా రగనున్న బ్రహ్మోత్సవాలకు రా వాలని అసెంబ్లీ చాంబర్లో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు కొండ సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆలయ ఈవో కందుల సు ధాకర్,చైర్మన్ కమ్మ గోని ప్రభా కర్ గౌడ్,అర్చకులతో కలసి ఆహ్వాన పత్రంతో పాటు స్వా మివారి చిత్రపట జ్ఞాపకను అందించి జాతరకు రావాలని కోరారు.సీఎంను కలిసిన వారి లో నందనం సర్పంచ్ జెట్ట బో యిన రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సరిపడినంత యూరియా ఉంది రైతులు వినియోగించుకోవాలి



**ధర్మసాగర్ జనవరి 5 (ప్రభాతవార్త )**

:పిఎసిఎస్ ధర్మసాగర్ గోదాం లో ధర్మసాగర్ మండల రైతులకు 40 ఎం టి ఎస్ యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి రాజేష్ అన్నారు. కావున రైతులు యూరియా అందుబాటులో లేదనే వార్తలను విని ఆందోళన చెందకూడదని రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ రైతులను కోరారు.ఈ కార్యక్రమం లో ధర్మసాగర్ మండల వ్యవసాయ అధికారి రాజేష్ ధర్మసాగర్ ఆఫీషియల్ పర్సనల్ ఇంచార్జి అసిస్టెంట్ రిజిస్టర్ కె రవీంద్ర పిఎసిఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి బొడ్డు ప్రభుదేవ్ పోలుమారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం డీసీఎం బోల్తా

**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రభాతవార్త)**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ శివారు హైవే రోడ్డుపై ఫ్లిప్కార్టు చెందిన ట్రాన్స్పోర్ట్ లారీ ప్రమాదానికి గురైంది. హనుమకొండ నుంచి హుస్నాబాద్ సరుకులు తరలిస్తున్న సమయంలో డ్రైవర్ నిద్రమత్తు నిరక్ష ్యంతో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న వరి కొయ్యల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ గిలీ12 గీతి 5944. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# చదరంగం ఆటతో మానసిక పరిపక్వనగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

## ప్రభుత్వ పాఠశాలకు చెస్ బోర్డులను ప్రధానం

**వరంగల్ సిటీ జనవరి 5 ప్రభాతవార్త**

చదరంగం ఆడడం ద్వారా మానసిక పరిపక్వత కలుగుతుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. సోమవారం వరంగల్ పరిధి శంభుని పేట ప్రభుత్వ పాఠశాలలో చెస్ నెట్ వర్క్ అసోసియేషన్, సామల జయప్రకాష్ ఫౌండేషన్, మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాట)యు ఎస్ ఏ వారి సంయుక్త ఆధ్వర్యం లో వరంగల్ ఖిలా వరంగల్ మండల పరిధి లో గల వివిధ ప్రభుత్వ పాఠశాలల కు చెస్ బోర్డులు అందజేసే కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సేవాభావం తో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న




విద్యార్థులకు చెస్ బోర్డులను అందజేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ నుండి అనుమతి తీసుకొని విద్యార్థులకు సుమారు 800 చదరంగం బోర్డు లను ఉచితంగా అందజేయడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని క్రీడా పాలసీ తీసుకొచ్చిందని ఒలింపిక్స్ లో పథకాలు తీసుకువచ్చే క్రీడాకారులకు ప్రోత్సాహకాలను ప్రకటించిందని తెలిపారు. నగరం లోని పార్క్ లలో వాకింగ్ కు వచ్చే వాకర్స్ ఆడుకోవడానికి వీలుగా పెద్ద చెస్ బోర్డు లను ఏర్పాటు చేయాలని, చెస్ ఆడడం ద్వారా క్రమశిక్షణ తో పాటు మేధా శక్తి అలవడుతుందని అన్నారు. ఎన్ ఆర్ ఐ లు ఇలాంటి వితరణ కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపడం సంతోషం గా ఉందని జిల్లా తరపున నిర్వాహకులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పోశాల పద్మ గుండు చందన పూర్ణచందర్ జిల్లా సైన్స్ అధికారి విజయ్ కుమార్ తో పాటు నెట్ వర్క్ అసోసియేషన్ స్థాపకులు కోదాటి సుధీర్ మాటా అధ్యక్షులు కిరణ్ దుద్దుజీ జనరల్ సెక్రటరీ విజయ్ కాలల్, కోశాధికారి శ్రీధర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మల్లికా బోల్లా గౌరవ సలహాదారు సామల బాబు రావు జయ ప్రకాష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ డా.వినిశెట్టి రాజ్ కుమార్ జాయింట్ సెక్రటరీ నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ యుద్ధోన్మాదాన్ని ఖండిద్దాం

## - వామపక్ష విద్యార్థిసంఘాలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :**




కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటువద్ద వామపక్ష విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో అమెరికా సాయుధ బలగాలు వెనుజుల అధ్యక్షుడు నికోలస్ మదూరో అతని భార్య సిలియా ఫ్లోర్స్ లను కిడ్నాప్ చేసి తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు అనుష మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నోబుల్ శాంతి బహుమతిని తనకు కేటాయించాలని, ప్రపంచంలో అనేక యుద్ధాలను ఆపాలని ప్రగల్బాలు పలుకుతూ మరోవైపు వేనుజుల దేశ అధ్యక్షుడు అతని భార్యను ఆదేశం నుండి అమెరికా మిలిటరీని ఉపయోగించి ఎత్తుకెళ్లడమంటే దేశంపై యుద్ధం చేయడమే అని ప్రపంచ శాంతికి విఘాతం కలిగించడమే అని అన్నారు. తక్షణం అమెరికా తన బందీగా ఉన్న వెనుజులా దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్యను విడుదల చేసి ప్రపంచ దేశాలకు క్షమాపణ చెప్పాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షు డు వంశీకృష్ణ, కాకతీయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జస్వంత్, నవీన్, నాయకులు లావణ్య, రఘు, శశి పాల్గొన్నారు.

# ఫ్రెషర్స్ ఫ్లేయర్ ఫెస్ట్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :**



డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కాకతీయ యూనివర్సిటీలో ఫ్రెషర్స్ ప్లేయర్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ బి.రాధిక రాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె.రాజేందర్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్, కేయూ, వరంగల్. విచ్చేసి డిపార్ట్మెంట్ విద్యా అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు. విద్యావిధానంలో గ్రంథాలయ ప్రాముఖ్యతను లైబ్రేరియన్ల పాత్రను పాత్రను వివరంగా విషదీకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిగా డాక్టర్.కోలాహలం, రామ్ కిషోర్, అసోసియేట్ ప్రొఫెసర్ విశ్రాంత రాజనీతి శాస్త్రం కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హనుమకొండ. విద్యార్థులకు ఎంఎల్ఐసి కోర్స్ ప్రాముఖ్యతను పీహెచ్డీ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ అకాడమిక్ ఇయర్లో గోల్డ్ మెడల్ సాధించిన కుమారి ఎం నికితకు రూ.10వేలు వెంపటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం తరపున ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ కొలహలం రామ్ కిషోర్ డిపార్ట్మెంట్ బోర్డ్స్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ జి.రాధిక రాణి, ఎం.నిఖితకు విద్యార్థుల సమక్షంలో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఐ ఎస్సి స్కాలర్లు వడ్డే రవిచంద్ర, పి.కిషోర్, ఎం.రాంరెడ్డి, డి.సురేందర్ ఇతర ఎంఎల్ఐసి విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఆఫీస్ సిబ్బంది డి.రవికుమార్ పి.ఎల్లస్వామి, ఏ.రాధా పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త**

గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను, నేటి ప్రజావాణిలో కేవలం పది నిమిషాల్లో పరిష్కరించడం పట్ల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన దరకాస్తుదారుడువరంగల్ జిల్లాడిసెంబర్ 5, 2026.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి ్మ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్వో సాంబశివరావు, డిడబ్ల్యు ఓ రాజమణి, వరంగల్ ఆర్డిఓ ఏవో!! ఫణికుమార్ లు!!! హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. ఈరోజు స్వీకరించిన మొత్తం దరఖాస్తులు 151 కాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు జి డబ్ల్యూ ఎం సి కి 20, డి ఆర్ డి ఓ, డిపిఓ లకు 11 చొప్పున దరఖాస్తు రాగా వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు!! 50!! వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖకు ఎండార్స్ చేస్తూ ఎందుకు పరిష్కారం అవలేదు అనే అంశంపై సంబంధిత శాఖ అధికారులతో నేరుగా దరఖాస్తు దారిని సమక్షంలో మాట్లాడించి సమస్యను!! త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఓర్పుగా విన్న జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించబడవు అనే అంశాన్ని దరఖాస్తుదారునికి తెలియచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాలపై వచ్చిన వినతులను పరిశీలించి అర్హతమేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని సమస్యను, నేటి ప్రజావాణిలో కేవలం పది నిమిషాల వ్యవధిలో పరిష్కరించినందుకు దరకాస్తు దారుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సమస్యపై తక్షణ స్పందనతో పాటు, బాధితుడి పరిస్థితిని అర్థం చేసుకొని, మానవీయ దృక్పథంతో నిర్ణయం తీసుకున్న కలెక్టర్ గారి కార్యదక్షత, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం ప్రశంసనీయం. ప్రజావాణి వంటి ప్రజాసంబంధ కార్యక్రమానికి నిజమైన అర్థాన్ని కల్పిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య ఏదైనా ప్రశాంతంగా పరిష్కారం అవుతుందని దరఖాసుదారులకు భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలకు పరిష్కారం దిశగా ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంపు

**వరంగల్ సిటి జనవరి5 ప్రభాతవార్త**



కాంగ్రెస్ ఓబీసీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16 వ డివిజన్ గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్ ను గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. లక్ష్మీ ్మ గణపతి ఐ కేర్ హాస్పిటల్,శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్,అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజల కు ఆరోగ్య పరిక్షలు చేశారు.కంటికి సంబంధించిన సమస్యలు గుర్తించి హైదరాబాద్ లో ఉచితంగా కంటి ఆపరేషన్ కు సహకారం చేస్తామని తెలిపారు.అనంతరం గొదాసి చిన్న జాన్ పాక, ధర్మారం గ్రామ ల అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపు సారన్న,ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్, గోదాసి వీరేశం , శివరాత్రి సురేష్ ,శివరాత్రి శేఖర్,గండికోట సంతోష్ , నాగరాజు,సంజు,బైకనీ శ్రీధర్,జీకే రాజ్ కుమార్, వడ్లూరి సాయి,ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు,నూర్జహాన్ , ముద్దాసాని ఇందిర, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం

**గీసుగొండ ప్రభాతవార్త.**



గంగాదేవిపల్లెకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ వరంగల్ 2 డిపోట్ గూడ సంతోష్ కుమార్ (46) తండ్రి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, పనిమీద వరంగల్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ధర్మారం వైన్ షాప్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న సంతోష్ కుమార్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆదారమైన సంతోష్ కుమార్ మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో గంగాదేవిపల్లెతో పాటు ఆర్టీసీ ఉద్యోగులలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పీడీఎస్‌యు కేయూ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## - అధ్యక్షులుగా బి.బాలకృష్ణ

## - ప్రధాన కార్యదర్శిగా పి.కావ్య

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం 12వ మహాసభలో 21మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వి.కావ్యలతో పాటు ఉపాధ్యక్షులుగా పి.అనూష, లోకేష్, అనిల్, సహాయ కార్యదర్శిగా గణేష్, సంగీత, నాగరాజు, కోశాధికారి వంశీ, సభ్యులుగా యాదగిరి, శ్రీజ, చందు, వంశీ, సాధన, దామోదర్, శ్రీకాంత్, ప్రసన్న, అరుణ్, వినోద్, బావుసింగ్, మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది.

# కలెక్టర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి,లక్ష్మీనారాయణనాయక్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణంకోసం జనగామ జిల్లాకేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కలెక్టర్‌ని కోరడం జరిగిందన్నారు. దీనికి కలెక్టర్ అనుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జనగామ పట్టణ మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో ఓటరు



జాబితాలో జరిగిన తప్పిదాలు, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడటం, చిరునామా లోపాలు, డూప్లికేట్ నమోదులు వంటి అంశాలపై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లతో కలిసి డిసిసి అధ్యక్షురాలు కలెక్టర్ కు వివరంగా తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి స్పష్టంచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, ఉడత రవి, తాజా మాజీ కౌన్సిలర్లు గాదెపాక రామ్‌చందర్, జక్కుల అనిత వేణు, మూడావత్ సంపత్, పింగిలి ఇంద్రారెడ్డి, కోటానాయక్, గొలుసుల దుర్గేష్, వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బక్క ప్రవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## - జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్

జనగామటౌన్, జనవరి 5 ప్రభాతవార్త :

జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో పలుసమస్యలపై అందచేసిన ఆర్జీలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు సంబంధితశాఖల అధికారులు తగినచర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే స్వీకరించిన దరఖాస్తులపై ఎండార్స్మెంట్ చేసి, సంబంధిత అధికారులకు అందజేశారు. స్వీకరించిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని, సోమవారం గ్రీవెన్స్ లో వచ్చిన 69దరఖాస్తులను పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన



పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించి, సంబంధిత వెబ్సైట్‌లో అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

రఘునాథపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :

ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రఘునాథపల్లి ఎస్ఐ దూదిమెట్ల నరేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మానవులకు ఆరోగ్యంతోపాటు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత కూడ అంతే ముఖ్యమన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రంగా ప్రయాణిస్తే ప్రమాదాలను



అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీఒక్కరు బాధ్యతగా తీసుకొని, రోడ్డుపై ప్రమాణించే సమయంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు. రోడ్లపై నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలను నడిపేవారిపట్ల కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలు వేగంగా నడపడంవల్ల ఎన్నో ప్రాణాలను కోల్పోతున్నారని, గమ్యం చేరాలంటే అతివేగమే పరిష్కారం కాదన్నారు. భద్రతతో కూడిన గమ్యం కుటుంబానికి సురక్షితమైనదని, ప్రయాణికులు ఇంటికి సురక్షితంగా చేరి తమ కుటుంబంతో ఆనందంగా ఉండాలనే సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రోడ్డు భద్రత మహోత్సవానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు పోలీస్ సిబ్బంది, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

జనగామటౌన్, జనవరి 5 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు రశీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 7వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం7,9,19,20,21,22,28వ తేదీలలో ఆర్థో, దృష్టి, వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించబడుతుందన్నారు. కొత్తవి 136ఉండగా, రెన్యూవల్ 109ఉన్నాయని మొత్తంగా 245మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్‌బుకింగ్‌కు మీసేవలో రూ.35లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్‌లో 40శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్‌కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287ను సంప్రదించాలన్నారు.

# కాటమయ్య రక్షణ కవచం వాడకంపై శిక్షణ

రఘునాథపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :

కాటమయ్య రక్షణ కవచం వాడకంపై రఘునాథపల్లి మండలంలోని బానాజీపేట గ్రామంలోని కాటమయ్య గుడి ఆవరణలో నారాయణపురం కోడూరు, కన్నాయిపల్లి గ్రామాల (కాటమయ్య రక్షణ కవచం జిల్లా కో ఆర్డినేటర్) బాల్నే వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కవచంను తీసుకున్న ప్రతీకల్లు గీత కార్మికుడు మోకులను విధిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. తాటిచెట్టుపై నుంచి జారినా కింద పడకుండా గీత కార్మికులకు ఎలాంటి ప్రాణహాని ఉండదని, కాబట్టి ప్రతీ కల్లుగీత కార్మికుడు సేఫ్టీ కిట్లని వాడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్ఐ నరేష్, ఎస్ఐ సుధామాధురి, కేజీకెఎస్ మండల గౌరవ అధ్యక్షులు బాల్నే రాజయ్య, అధ్యక్ష, కార్యదర్శులు కుర్రరాజు, నామాల



యాదగిరి, గ్రామ సర్పంచి గైని శ్రీనివాస్, టిసిఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, పగిడిపల్లి కృష్ణ, మాచర్ల యాదగిరి, రామచంద్రయ్య, మల్కాపురం రాజు రవి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# రోడ్డుభద్రత మాసోత్సవాలలో ప్రైవేట్‌స్కూల్ బస్సుల తనిఖీ



జనగామటౌన్, జనవరి 5 ప్రభాతవార్త :

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం జనగామ రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని పలు ప్రైవేటు స్కూల్ బస్సులను రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను డ్రైవర్‌కు సంబంధించిన లైసెన్స్‌లను తనిఖీచేసి స్కూల్ యాజమాన్యాలకు రోడ్డుభద్రతకు సంబంధించిన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు మహేష్‌గౌడ్, శ్వేత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీసీపీని కలిసిన లకావత్ ధన్వంతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ బి. రాజమహేంద్రనాయక్‌ను జనగామ జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షు రాలు లకావత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన సంవత్సరం సందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్‌లు కలిసి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ...

నర్మెట, జనవరి 5 ప్రభాతవార్త :



డీటీఎఫ్, పిఆర్‌టియు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, డిటిఎఫ్, పిఆర్టియు సంఘాల నాయకులు అన్నారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సంఘాల ఆధ్వర్యంలో క్యాలెండర్‌లను డైరీలను సోమవారం ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతు పెండింగ్‌లో ఉన్న ఐదు బకాయిలను పిఆర్‌సిను తక్షణమే చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందించాలని సమ్మె కాలపు జీతాలను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. డిటిఎఫ్, పిఆర్‌టియు వృత్తి నిబద్ధత కలిగిన సంఘాలని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు నీలం వేణు, కీర్తి రమేష్, సంఘాల నాయకులు భూక్య శివరాం, ఆంజనేయులు, కేశవపట్నం, మధుసూదన్, రాష్ట్ర బాధ్యులు గంగరాజు కేశవరావు, నర్సి రెడ్డి, వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు దేశ సంపద దోచిపెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

నర్సంపేట,జనవరి 5, ప్రభాతవార్త

కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. సోమవారం సిపిఐ శత జయంతి ముగింపు బహిరంగ సభ జనవరి 18న లక్షలాదిగా తరలిరావాలని, నర్సంపేట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తెలుగు తల్లి విగ్రహం దగ్గర ఖమ్మంలో జరుగు సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభ వాల్ పోస్టర్లు విడుదల చేవారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పుట్టి వంద సంవత్సరాలు ముగించుకొని 101 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఖమ్మంలో 100 సంవత్సరాల ముగింపు సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో 45



దేశాల ప్రతినిధులు భారతదేశ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ లా నాయకులు లక్షలాదిమంది ప్రజలు పాల్గొనే బహిరంగ సభ నర్సంపేట ప్రాంతం నుండి వేలాదిగా తరలిరావాలని భారతదేశ వ్యాప్తంగా 100 సంవత్సరాలుగా దేశంలో ఉన్న ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి ప్రజలకు అనేక చట్టాలు తెచ్చి పెట్టిన పార్టీగా దున్నేవాడికే భూమి కావాలని కార్మికుల కు హక్కులు కావాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు కావాలని పోరాడిన పార్టీ సిపిఐ అని అన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేటు సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతూ ప్రజల దగ్గర పన్నుల రూపంలో దోపిడీకి పాల్పడుతుందని ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలని మత ఉన్మాదం వైపు మళ్లిస్తూ వారి అధికార దాహాన్ని తీర్చుకుంటున్నారని ఇప్పటికైనా అలాంటి విధానాలను విడనాడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని గద్దతించుతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయితా యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, బానోతు వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు దిక్సూచిగా క్యాలెండర్ డైరీ ఉపయోగకరం

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు సర్వీస్ సంబంధమైన విషయాలకు దిక్సూచికగా క్యాలెండర్ డైరీలు ఉపయోగకరంగా ఉంటాయని నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య ఆన్నారు. నర్సంపేట పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో సోమవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్( డి టి ఎఫ్ )2026 క్యాలెండర్, డైరీలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న



ఎంప్లాయిస్ కు డైరీలు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సెలవుల సద్వినియోగం చేసుకునే విధానం క్లుప్తంగా ఉందన్నారు. డైరీలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఏటిఓ కృష్ణవేణి, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కునమల్ల కొమ్మాలు, మండల అధ్యక్షుడు ఎస్కె సర్దార్ మండల ప్రధాన కార్యదర్శి కొర్ర రమేష్ డి టి ఎఫ్ మండల బాధ్యులు నందగోపాల్, గోపాల్ రావు పాలడుగుల రాజేందర్, మర్ద వెంకటేశ్వర్లు, శోభన్ బాబు కే కొమురయ్య, రామచంద్రయ్య, ఖాజా మైనుద్దీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు ఎర్ర సుమన్ తండ్రి మోహన్ రెడ్డి (55) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి



పరామర్శించడంతోపాటు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం శ్రద్ధాంజలి నివాళులు అర్పించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్. స్థానికులు లెంకల సాయిలు. చల్ల రాజన్న. మెరుగు రాజు. చిన్నాల మల్లేష్. కడదురి సురేందర్. కూన. కళింగరాజు. లింగయ్య. మీరాల. చంద్రమోళి. జెల్ల. రవి. తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ వెంట భారీ వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు

నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కెనాల్ రహదారిపై నుండి భారీ వాహనాలు నడిపించినట్లయితే వాటికి సంబంధించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఐబీఏఈ పవిత్ర పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలోని జనావాసాల్లో నిర్మించిన రెడీమిక్స్ సిమెంట్ కార్మాగారంతో ప్రజలతోపాటు విద్యార్థులు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేసిన విషయం ఇదిదమే. దీనిపై స్పందించిన సంబంధిత శాఖ అధికారులు ఏఈ పవిత్ర రెడీ మిక్స్ కర్మగారానికి సంబంధించిన నిర్వాహకులకు నిబంధనలతో కూడిన నోటీసులను అందజేశారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ రహదారి పైనుండి భారీ వాహనాలు నడపడానికి అనుమతులు లేవని అదేవిధంగా రెడీమిక్స్ కర్మాగార నిర్వహణకు కు సంబంధించిన అనుమతులు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని ఆమె ఆదేశించారు. రెడీమిక్స్ కర్మాగారం ప్రభుత్వ సూచనలు నిబంధనలకు అనుగుణంగానే కొనసాగించాలే తప్ప నిబంధనలను అధిక్రమిస్తే ఉన్నతాధికారుల ఆదేశానుసారము చర్యలు తీసుకోబడతాయి ఆమె హెచ్చరించారు. ఎస్సారెస్పీ భూమిలో నిర్మాణం చేపడితే కఠిన చర్యలు ఎస్సారెస్పీ కి సంబంధించిన భూములను ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణం చేపడితే వారిపై సైతం ఉన్నతాధికారుల ఆదేశానుసారము కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎస్సారెస్పీ కి సంబంధించిన భూముల మార్క్ ఉన్నంతవరకు అందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆమె హెచ్చరించారు. ఇలా ప్రభుత్వ భూముల్లో ఆక్రమణకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశానుసారము నోటీసులు జారీ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఐబీఏఈ పవిత్ర పేర్కొన్నారు.

# బంజారా యూత్ సభ్యులకు జెర్సీ(టీ షర్ట్) పంపిణీ

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

ముగ్దంపురం గ్రామంలోని చందు బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులకు ప్రోత్సాహకంగా మీషన్ ముగ్దంపురం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ కార్తీక్ గౌడ్ జెర్సీ(టీ షర్ట్) లను అందించారు. అనంతరం మండ కార్తీక్ గౌడ్ మట్లాడుతూ గ్రామంలోని యువత క్రీడ స్ఫూర్తిని పెంపొందించాలని ఉద్దేశంతో వారికి జెర్సీ లను అందించడం జరిగిందని తెలియజేశారు, అదే విధంగా వచ్చే సంక్రాంతి పండుగకు నర్సంపేట డివిజన్ వ్యాప్తి గా ఉన్న యువకులకు షటిల్ టోర్నమెంట్ ను ,మహిళలకు ముగ్గుల పోటీలను చందు బంజారా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సురేష్,సంతోష్,అంజన్ ,లక్కీ, విజయ్, తిరుపతి,శ్రీహరి, శ్రీను, దుర్గా, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి



నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం ఎఐఎఫ్‌డిఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్ చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని వారు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. అదేవిధంగా 2018లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు అద్దె భవనంలో నడుస్తున్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రత్యేకంగా మహిళలకు హాస్టల్ నిర్మించి వసతి కల్పించాలని వారు కోరారు. లేనియెడల ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెనీష్, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఖండించండి

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త



వెనెజులా పై అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఖండించాలని ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోడి సోమయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వెనిజులా దేశంలో అపారమైన ఆయిల్ సంపద, అత్యంత విలువైన ఖణిజాలు, బంగారం, వెండి, తదితర సంపద కలదు. దానిపై కన్నేసిన అమెరికా సామ్రాజ్య వాదు లు, డ్రగ్స్ రవాణా అనే అబద్ధపు కుంటి సాకుతో గత కొన్నాళ్ల నుండి ఆ దేశాన్ని తమ యుద్ధనౌకలు, ఆయుధ సంపత్తి ద్వారా చక్రబంధనంలో ఇరికించి, వెనిజులా చమురు రవాణా నౌకలను కొన్నింటిని స్వాధీన పరచుకొని, మరికొన్నింటినీ పేల్చివేశారు. ఈ చర్య చాలా దుర్మార్గమైనది. అమెరికన్ ట్రంపు దుర్మార్గ చర్యల వలన ప్రపంచం అంతటా తీవ్ర నిరసనలు, ప్రదర్శనలు జరుగుతున్నవి. కావున తక్షణమే మధురో దంపతు ల ను గౌరవప్రదంగా వదిలిపెట్టి, ఆ దేశ సర్వం సహాధికారాన్ని, సార్వభౌ మత్వాన్ని, గౌరవాన్ని, కాపాడాలన్నారు. ప్రజలంతా ఒక్కటై నినదించాలని, ఆందోళనలు జరపాలని పౌర సమాజం, ప్రజాస్వామికవాదులు, మేధావులకు విజ్ఞప్తి చేశారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మున్సిపల్ ఎన్నికలు**

**ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి**

**మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

**భూపాలపల్లి, జనవరి 05, ప్రభాతవార్త**



ప్రజల నమ్మకాన్ని గౌరవించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 21వ వార్డులో సోమవారం పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్ అద్యక్షతన నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాలుగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని కేసిఆర్ ఎక్కడున్నారు....ఆయన కడుపు సల్లగుండ అంటూ కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో నడవాలంటే, ప్రజల సంక్షేమం, రైతు భరోసా, పేదల హక్కుల కోసం కేసిఆర్ వంటి నాయకుడు అవసరమని, ఆయన నాయకత్వంను కోరుకుంటున్నారని అన్నారు. రెండు సంవత్సరాల నుండి పాలక ప్రభుత్వంకు ప్రజల అవసరాలు, అభివృద్ధి గురించి పట్టించుకోవటం లేదని, మీరు ఏమి చేశారని ప్రశ్నిస్తే మూసీ సుందరీకరణ పేరుతో, హైడ్రా పేరుతో నాన్చివేత దోరణికి పాల్పడుతున్నారని అన్నారు. భూపాలపల్లి పట్టణం అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్‌లను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు పట్టణంలోని ఓటర్ల జాబితాలో తప్పిదాలు ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ లీస్ట్ జాబితాలో ఉన్న నకిలీ ఓటర్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, నాయకులు సెగ్గెం సిద్ధూ, రవికుమార్, బిబి చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల కోసం 1912 టోల్ ఫ్రీ సేవలు

**ప్రజలకు అందుబాటులో సేవలు**

**ఎస్ఈ బి మల్చూర్**

**భూపాలపల్లి, జనవరి05, ప్రభాతవార్త**

టీజీఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించటం కోసం 1912 టోల్ ఫ్రీ అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని, 24 గంటల పాటు సేవలను అందించుటకు సిద్ధంగా ఉన్నామని భూపాలపల్లి సర్కిల్ ఇంజనీర్ బి మల్చూర్ వెల్లడించారు. కార్పోరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించటం జరుగుతుందని, భూపాలపల్లి సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి మరింత సేవలను పటిష్టం చేశామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫేయిల్యూర్, విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, బిల్లులలో హెచ్చుతగ్గులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబందించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 నెంబర్‌కు డయల్ చేసి సర్వీసులను వినియోగించుకోవాలని సూచించారు. టోల్ ఫ్రీ ద్వారా వచ్చే కాల్స్‌ను నమోదు చేసి సత్వరమే పరిష్కరించుటకు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. పిర్యాదులపై ఉన్నత స్థాయి అధికారులు సైతం సమీక్ష నిర్వహిం చటం జరుగుతుందని, ఇప్పటి వరకు 413 సమస్యలు పరిష్కరించటం జరిగిందని వివరించారు. విద్యుత్ అధికారుల ప్రజా బాట, పల్లె బాట, పోలం బాట ద్వారా సర్కిల్ పరిధిలో 198 కార్య క్రమాలు నిర్వహించామని వెల్లడించారు. 429 వంగిన స్తంబాలను సరి చేశామని, 364 చోట్ల లూజ్ లైన్లను బిగించామని, 768 మద్య స్తంబా లను ఏర్పాటు చేశామని, వినియోగదారులకు మెరుగైన సేవలను అందిం చటం కోసం విద్యుత్ శాఖ కట్టుబడి ఉందని ఎస్ఈ మల్చూర్ వివరించారు.

## అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ

**రేగొండ జనవరి 5 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త బోట్ల విమలాదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వారణాసి మోనిక హాజరై పల్లి పట్టీలు, బాలామృతం పంపిణీ చేశారు. అనంతరం చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో పిల్లలకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్లె కల్పన, ఏఎన్ఎం యాదలక్ష్మి ్మ, ఆశా వర్కర్ మైస రజిత, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లలో బాలామృతం పంపిణీ

**మొగుళ్లపల్లి, జనవరి 05, ప్రభాత వార్త:**



పోతుగల్లు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు పిల్లలకి బాలమృతాన్ని మరియు కోడిగుడ్లను పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎలిగేటి తిరుపతి చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాతు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ సెంటర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని అందజేస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ, శారద, ఆయాలు రాధ, కోమల, ఏఎన్ఎం సుమలత, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**తిరుమలగిరి సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్**

**అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ**

**రేగొండ జనవరి 5 ప్రభాతవార్త :**



గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని తిరుమలగిరి గ్రామం లో పౌష్టికార మహోత్సవంలో భాగంగా మూడవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త తనకు వాసవి, జి. రజిత ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సుదర్శన్ హాజరై కిశోర బాలికల8కు పల్లి పట్టిలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారంలో సమతుల్యత, వైవిద్యం, పరిమితంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కేలరీలు శృతిమించకుండా ఒకే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోకుండా ఆహార నియమాలను పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. పిల్లలకు తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు నిత్యం ఆహారంలో తీసుకోవాలని సూచించారు. నీళ్లను ఎక్కువగా తాగాలని, శుభ్రమైన ఆహారపు అలవాటులను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సదాలక్ష్మి ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో సమావేశం

**భూపాలపల్లి, జనవరి05, ప్రభాతవార్త**




పురపాలక సంఘం కార్యాలయం భూపాలపల్లి ఆద్వర్యంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ ఎలక్షన్స్ 2026 విషయంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పట్టణ స్థానిక సంస్థలకు జరుగు ఎన్నికలకు సంబందించి వార్డుల వారిగా ఎలక్ట్రోల్ రోల్ ముసాయిదా ఎన్నికల ప్రచురణ విడుదల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు కమీషనర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. అదే విధంగా మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం ఎర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు.

## గిద్దె ముత్తారం సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

**చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త :**



మండలంలోని గిద్దె ముత్తారం నూతన సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్, ఉపసర్పంచ్ నువ్వు నావత్ సమ్మయ్యలను ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామ్ నరసయ్య, ఉపాధ్యాయులు రాజు, శిరీష, సరిత, స్రవంతి, అంగన్ వాడి టీచర్లు ప్రజ్ఞన, జ్యోతి, విజయ లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఆహ్వానించి, సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ పాఠశాల లోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## బాధిత, మృతుల కుటుంబాల ను
# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**చిట్యాల, జనవరి 5 ప్రభాతవార్త:**



మండలంలోని పలు గ్రామాలలో సోమవారం బాధిత , మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సోమవారం పరామర్శించారు. మండలం, జడల్ పేట గ్రా మంలో కంచర్ల కేశవ రెడ్డి, పాకాల రమణమ్మ , నవాబ్ పేట గ్రామంలో చింతనిప్పుల లచ్చుమ్మ వెంకట్రావు పల్లి (సి) కట్ల రాజమ్మలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల కేంద్రానికి చెందిన భైరం భద్రయ్య ,నవాబ్ పేట గ్రా మానికి చెందిన అనగాని రమే ష్ తాటిచెట్టు మీద నుండి కిందపడి గాయపడగా వారిని పరామర్శించి,త్వరగా కోలు కోవాలని ఆకాంక్షి ంచారరు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ ఎస్ మం డల అధ్యక్షుడు ,నాయకులు పిట్ట సురేష్ బాబు ,తౌటం నవీన్, తదిత రులు ఉన్నారు.

# ఓటర్ల జాబితాపై పార్టీల నాయకులతో సమావేశం

మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ స్టేషన్ల వారి ముసాయిదా ఓటర్ల జాబితాపై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో 36వార్డుల్లో ఒక వార్డులో ఉండే వారి ఓట్లు మరోక్క వార్డులో రావడం జరిగిందని ఓటరు జాబితాను పరిశీలించి సవరణ చేయాలని ఆయా పార్టీల రాజకీయ నాయకులు సలహాలు, సూచనలు చేశారు. ఓటర్ల జాబితా అభ్యంతరాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల రాజకీయ నాయకులు మార్నేని వెంకన్న, సూర్నపు సోమయ్య, అజయ్‌సారథి, నాయుడు, గణపురపు అంజయ్య, ఫరీద్, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌శర్మ, శ్రీధర్, సందీప్, పెరుగు కుమార్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక ఎల్లయ్య, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ తప్పట్ల వీరన్నలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట జిల్లా ప్రధాన కార్యదర్శి నిరుడు సామేలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణకు మాత సావిత్రిబాయిపూలే గార్కి నివాళులు అర్పిస్తూ మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలసిన గార్ల జెఏసి నాయకులు

గార్ల,జనవరి5,ప్రభాతవార్త:



గార్ల మండల అఖిలపక్ష కమిటీ సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్ల పూర్తిగా ఏజెన్సీ మండలమని ఇక్కడ వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారని అన్నారు. ఈ ప్రాంతానికి గత పాలకులు సీతారామ ప్రాజెక్టు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తామని చెప్పి అన్యాయం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరు చెరువుకు తరలించేందుకు జీవో విడుదల చేసి ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ జీవోను నిరసిస్తూ రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ విషయాలను పరిశీలించి మా ప్రాంతానికి తగు న్యాయం చేసి మా జీవితాలకు భరోసా కల్పించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. స్పందించిన మాజీ మంత్రి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం, 98జీవో రద్దుపై ప్రభుత్వంతో చర్చిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆయా పార్టీల నాయకులు రామచంద్రరావు, లక్ష్మణ్‌నాయక్, కట్టబోయిన శ్రీనివాస్, మురళి, తారకరామారావు, గౌని ఐలయ్య, సత్యనారాయణ, సక్రునాయక్, సత్యం, రామనాయక్, ఈశ్వర్‌లింగం, సురేష్ పాల్గొన్నారు.

## పెద్దకిష్టాపురంలో ఎల్ఈడి లైట్ల అమరిక

గార్ల,జనవరి5,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గంగావత్ రామ్‌సింగ్‌నాయక్ గ్రామంలో ఉన్న వీదిలైట్లకు ఎల్ఈడి లైట్లు అమర్చాలని గ్రామ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎల్ఈడి లైట్లకు సుమారు 2.40లక్షల వ్యయం కావడంతో ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకంను సద్వినియోగం చేసుకోండి

**బిజెపి పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 5.



కేంద్ర ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలు బయ్యారం గ్యాస్ ఏజెన్సీలో దరఖాస్తు చేసుకోవాలని బయ్యారం బిజెపి పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ వెల్లడించారు. బయ్యారం మండల పరిధిలో అన్ని గ్రామాల్లో బీజేపీ పార్టీ విస్తరణ క్రమక్రమంగా పెరుగుతుందని అన్నారు.గ్రామాల్లో యువత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన పట్ల ఆకర్షితులై,దేశం కోసం మోదీ వెంట నడవటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.రానున్న రోజుల్లో బయ్యారం మండలంలో బిజెపి పార్టీ విస్తరణ మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు.గతంతో పోలిస్తే ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలో ఓట్ల శాతం పెరిగిందని,పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**-15 ఏండ్ల సేవలకు తగిన గుర్తింపు**

**-విద్యారంగ సేవలకు చింతల విజయకు శాలువాతో సత్కారం**

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కేజీబీవిలో ఘనంగా కార్యక్రమంను నిర్వహించారు. విద్యారంగంలో సేవలందిస్తూ, అనేకమంది విద్యార్థుల జీవితాలను మలుపుతిప్పిన జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు చింతల విజయని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత స్వయంగా చింతల విజయకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..'సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యారంగంలో మహిళల సేవలు మరింత బలోపేతం కావాలి అని, అలాంటి దిశగా చింతల విజయ కృషి అభినందనీయమైందని' పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల అప్యాయత, పాఠ్యాంశ బోధనలో స్పష్టత, శ్రద్ధ, క్రమశిక్షణతో చింతల విజయ ఆదర్శ ఉపాధ్యాయురాలుగా నిలుస్తున్నారని సహచర ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. జీవశాస్త్రంలో మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో సామాజిక చైతన్యం, నైతిక విలువలు పెంపొందించే దిశగా ఆమె నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు విశేషంగా కొనియాడదగ్గవని వారు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని చింతల విజయకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరింత సేవలు అందించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వెనుజులపై అమెరికా దాడి హేయమైన చర్య

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి5,ప్రభాతవార్త:




వెనుజులా దేశంపై అమెరికా దాడిచేయడం హేయమైన చర్య అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. దీనికి నిరసనగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుజులా రాజధాని కారకస్ సహా పలువురు ప్రాంతాల్లో బాంబు దాడులు చేస్తుందని, డ్రగ్స్ నియంత్రణ పేరుతో వెనుజులా దేశాన్ని నాశనం చేయడానికి అమెరికా పూనుకుందని, అమెరికా అసలు లక్ష్యం వెనిజులా చమురేనని అన్నారు. వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మధురో, ఆయన భార్య అమెరికా కస్టడిలో ఉన్నారని ట్రంప్ ప్రకటించి అప్రజాసామ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెనుజులా పట్ల అమెరికా వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాక చందు, రవీందర్, లక్ష్మణ్, వెంకటేష్, వెంకన్న, రాజు, మల్లన్న, జనార్ధన్, మోహన్, శంకర్, ఉపేందర్, మహేష్, రంగన్న, రాజేష్, విక్కి, రవి, నవీన్ పాల్గొన్నారు.

## పెన్షనర్ల అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

మహబూబాబాద్ టౌన్,జనవరి5,ప్రభాతవార్త:



రేవా రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా శాంతియుతంగా ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా జిల్లాశాఖ రేవా బృందాన్ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రేవా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటు రేవా ఉపాధ్యక్షులు రిటైర్డ్ సీఐ రవీందర్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని, దోర్నకల్‌లో ఏసు రత్నాన్ని, తొర్రూరులో ఇట్టు సోమిరెడ్డి బృందాన్ని, పెద్దవంగరలో ప్రభాకర్‌రెడ్డిని పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ఇది ప్రభుత్వ పిరికిపంద చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వం మాకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి వెంట గోవర్ధన్, మురళీధరస్వామి, నిరంజన్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పిని కలసిన ఎస్సై రవీందర్

గార్ల,జనవరి5,ప్రభాతవార్త:

గార్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందడంతో సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేయడంతో ఎస్పి రవీందర్‌ను అభినందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం ముఖ్యమని, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని ఎస్పి సూచించారు.



## గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చిన సర్పంచ్

## సొంత ఖర్చులతో గ్రామములో వీధి దీపాల ఏర్పాటు

ఇనుగుర్తి, జనవరి 5, ప్రభాతవా

మ్తహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో వీధి దీపాల కొరత ఉండకూడదని, చీకట్లో గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురికాకుండా, తను ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం చిన్నముప్పారం పెద్ద గ్రామము అయినప్పటికీ గ్రామంలో వీధి, వీధి కి వీధి దీపాలు ఉండాలని ఒక దృఢ సంకల్పంతో గ్రామపంచాయతీ లో ఎలాంటి నిధి లేకుండా తన సొంత డబ్బులతో పెద్ద గ్రామపంచాయతీ అయినటువంటి చిన్న ముప్పారం గ్రామములో వీధి దీపాలు ప్రతి వాడవాడనా



వేయిస్తున్నటువంటి గ్రామ సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ గ్రామపంచాయతీ పరిధిలో మొదటి వార్డు సభ్యుడు ఇసంపెల్లి సాయికుమార్ వార్డు నుండి వీధి దీపాలు మొదలు పెట్టడం జరిగింది. ఉప సర్పంచ్ మల్లం పెద్ద ఐలయ్య కూడా గ్రామ సిబ్బంది తో దగ్గరుండి లైట్లు వేయించడం జరిగింది. గ్రామంలో ప్రతి వాడ, వాడ తిరుగుతూ ప్రతి ఒక్క వీధి ప్రజలతో మాట్లాడుకుంటూ సమస్యల పరంగా ఏదున్న మా దృష్టికి తీసుకురాండి అంటూ వారికి తెలియపరుస్తూ విధి దీపాలు వేయించడం జరిగింది. ఇదే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం విడతల వారిగా గ్రామ అభివృద్ధి పనులు తప్పకుండా చేస్తామని చెపుతూ, మొదటిగా వీధి దీపాల కొరత ఉండకూడదు గ్రామం చీకట్లో ఉండకూడదని ఒక సంకల్పంతో నేడు ఈ యొక్క వీధి దీపాలు వేస్తున్న సందర్భంలో గ్రామ ప్రజలు రెండు సంవత్సరాలుగా గ్రామంలో వీధి దీపాలు లేక నాన ఇబ్బందులు పడ్డాము గెలిచిన తర్వాత సంక్రాంతి పండుగకు పది రోజుల ముందు వీధి దీపాలు పెడుతుంటే చాలా సంతోషకరమని ప్రజలు హర్షభావం వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, ఉప సర్పంచ్ మల్లం పెద్ద ఐలయ్య, ఇసంపెల్లి సాయికుమార్, రాయిలి గంగాధర్, రాయాలి ఉపేందర్, ఏకాంబరం, జగతయ్య, అంజయ పాల్గొన్నారు.

## గడిస్థలం ముమ్మాటికి గ్రామకంఠమే : సర్పంచ్ పులి వెంకన్న

నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త


మండల కేంద్రం నెల్లికుదురులో ఉండబడిన పురాతన కట్టడం గడిస్థలం ముమ్మాటికి నెల్లికుదురు గ్రామకంఠం ఐనందున గ్రామప్రజలకే చెందుతుందని నెల్లికుదురు సర్పంర్ పులి వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... గ్రామంలో భస్టాండ్‌కు సమీపంగా, రంగనాయక ఆలయం పక్కన ఉన్న పురాతన కట్టడం(బురుజు)ను గతంలో కొంతమంది కూల్చివేసి చదును చేయడం జరిగిందని, ఈ క్రమంలో సోమవారం రెవిన్యు అధికారులు అర్‌ఐ రామకృష్ణ, సర్వేయర్ బాషుమియాలతోపాటు పలువురు గ్రామస్థులతో కలిసి గడిస్థలంను సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సంబంధిత రెవిన్యు అధికారులకు గడిస్థలం గ్రామకంఠమని, గ్రామప్రజలకు చెందినట్లుగా నివేదిక ఇవ్వాల్సిందిగా కోరినట్లు తెలిపారు. దీనితో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశమై గడిస్థలం గ్రామకంఠమని ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. గడిస్థలం గ్రామానికే చెందుతుందని ఇందులో ఏలాంటి అపోహాలకు తావులేదని ఈ విషయంలో కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, చందు రాజు, ఆకుల వెంకన్న, మద్ది రాజేష్‌లతోపాటు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు సీజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త

బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరువాగు నుండి ఏలాంటి ఇసుక అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 8 (ఎనమిది) ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని స్దానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు స్దానిక అర్‌ఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా కూపన్లద్వార అందచేస్తుందని, అవసరమైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తహాశీల్దార్ కార్యాలయంలో కూపన్లను పొంది ఉచితంగా ఇసుకను పొందవచ్చునని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇసుక అనుమతి పత్రాలు లు లేకుండా ఇసకను తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**-కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ**

**-తాడిచర్ల ప్రభుత్వ కళశాలలో విద్యార్థులకు అవగాహన**

మల్హార్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాట్సాప్ కాల్స్ ద్వారా తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడితే ఆందోళన చెందవద్దని కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మల్హార్‌రావు మండలకేంద్రంలోని కళశాలలో కొయ్యూర్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలను వివరించారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు ఎప్పుడూ దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సెల్ ఫోన్ వాడడం వల్ల వచ్చే అనర్థాలు కలిగే నష్టాలు గురించి చెబుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమం అనంతరం డిఎస్పీ సూర్యనారాయణ అందరి చేత సైబర్ నేరాల పై గల అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం కళాశాలలో నిర్వహించి విద్యార్థులకు అధ్యాపకులు అందరికీ అవగాహన కల్పించినందుకు డిఎస్పి సూర్యనారాయణ గారికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ దేవి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యుత్ శాఖ కాటారం డివిజన్‌లో పని చేస్తున్న పలువురు లైన్‌మెన్‌లు బదిలీల నేపథ్యంలో సోమవారం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొంతకాలంగా కాటారం సెక్షన్‌లో నిబద్ధతతో సేవలు అందించిన చంద్రమౌళి, చింకతాని తిరుపతి, ఆపరేటర్ శ్రీనివాస్ భూపాలపల్లి డివిజన్‌కు బదిలీ అయ్యారు. వీరి సేవలను కొనియాడుతూ తోటి సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా భూపాలపల్లి డివిజన్ నుండి బదిలీపై కాటారం సెక్షన్‌కు వచ్చిన బాలాజీ, గూడ శ్రీనివాస్‌లకు సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిబ్బంది మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాటారం సెక్షణన అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని, బదిలీపై వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్తగా వచ్చిన వారికి స్వాగతం పలికారు. స కార్యక్రమంలో కాటారం లైన్ ఇన్స్‌పెక్టర్ మద్ది కిరణ్ కాంత్‌తో పాటు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధిహామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవా

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... 2005 సంవత్సరంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి



హామీ చట్టాన్ని సాధించడం జరిగింది. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల కుటుంబ జీవన విధానం కోసం ఉపాధి పని చేసుకుంటూ ఉండేవారనీ సంవత్సరంలో 100 రోజులు పని కల్పిస్తూ కనీస వేతనం రూ.6 వందలు రోజువారి కూలి ఇవ్వాలని ప్రభుత్వాలపై వ్యవసాయ కార్మికుల పోరాటాలు కొనసాగించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి వంద రోజులు ఉన్న పనిని 60 రోజులకు కుదిస్తూ ఆ యొక్క చట్టాన్ని రద్దు చేయడానికి ఒక కుట్ర చేస్తుందని ఈ పథకానికి కేటాయిస్తున్న బడ్జెట్ను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక కుటిల ప్రయత్నం చేస్తుందని ఎంఎ న్‌ఆర్‌ఈ జిఎస్ పేరును రద్దు చేస్తూ వి బి జి రాంజీ చట్టం 2025 అనే కొత్త పేరును రూపొందిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించే ప్రయత్నం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నూతనంగా ప్రవేశ పెడుతున్న వి బి జి. రాంజీ 2025 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నా ఆలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆంజనేయ గుడి పునరుద్ధరణ పనులు

నెల్లికుదురు, జనవరి 5, ప్రభాత వా

మ్తండలంలోని నైనాల గ్రామంలో పురాతన ఆంజనేయ గుడి పునరుద్ధరణ పనులను చేపట్టినట్లు ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన వాసిరెడ్డి లక్ష్మారెడ్డి, యాదగిరి రెడ్డిలకు చెందిన 4గుంటల స్థలంలో పురాతనంగా ఉన్నటువంటి ఆంజనేయ గుడి పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ సమక్షంలో, ఓర్సు సమ్మయ్య సొంత ఖర్చులు రూ,3 లక్షలకు పైగా వెచ్చించి, సిమెంట్ కాంక్రీట్ తో ప్రాంగణమంతా చదును చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండంపెల్లి వెంకట సాయిలు, వాసిరెడ్డి దేవేందర్ రెడ్డి ,బత్తిని అజయ్, మామిండ్లపల్లి నరసింహ చారి, చట్ల సత్తయ్య, చట్ల బాబు, వార్డ్ మెంబర్ ఆకుల యాకయ్య గారు, నార బోయిన గుట్టయ్య, గిరిశెట్టి అరుణ రమేష్, శివార్ల ఎలేంద్ర కొమరయ్య, ఏర్పుల శృతి సరేష్, ఆకుల వెంకటేష్, యాసం వెంకటేశ్వర్లు, బొడ్డు విజయ్ కుమార్ , ఆకుల జ్యోతి చెన్నమల్లు ,యూత్ నాయకులు శివార్ల నాగేష్ బాబు, ఏర్పుల బిక్షపతి, ఏర్పుల వేణు, ఏర్పుల సురేష్ గ్రామ పెద్దలు తోట వెంకన్న, అల్లం వీరయ్య ,చట్ల సంతోష్, రామరాజు సమ్మయ్య, తోట రమేష్ ,మాజీ సర్పంచ్ ఏనుటి సాయిలు గారు, ఎండి అప్సర్ పాషా, తోట శ్రీను, చెడుపాక వెంకన్న, చెడుపాక యాకయ్య, ఆకుల వీరయ్య, చెడుపాక యాకయ్య, సారయ్య, పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన రోడ్డు

## పట్టించుకునే వారే లేరు!

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

అది కొన్ని గ్రామాలను కలుపుతూ నిర్మించిన రోడ్డు. నిర్వహణ పనుల మాట దేవుడెరుగు...సగం వరకు రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారినా పట్టించుకునే వారు లేకపోవడం ఆశ్చర్యకరం! మండలంలోని మచ్చర్ల గ్రామం నుండి మట్టెవాడ ప్రధాన రహదారిని కలుపుతూ కొమురంభీంనగర్ వరకు నిర్మించిన ఈ రోడ్డు సంవత్సరాల తరబడిగా నిర్వహణ లేక గుంతలమయంగా మారిన వ్యవహారం ఒకటైతే



మార్గమధ్యంలో ఒక చోట కాలువ వరద ప్రవాహానికి కొట్టుకుపోయి రోడ్డు ప్రమాదకరంగా మారిన తీరు మరొకటిగా ఉంది. మచ్చర్లకు సమీపంలో ఒక కాలువకు సంబంధించి నిర్మించిన కల్వర్టు పక్కనే రోడ్డు దాదాపు సగం వరకు కొట్టుకుపోయి గొయ్యిగా మారింది. వర్షపు వరదనీరు కల్వర్టుపై నుండి పొంగి ప్రవహించే సమయంలో పక్కనే రోడ్డు కోతకు గురవుతున్నది. ఈ పరిస్థితిని ఎవరు పట్టించుకోకున్నా గ్రామస్తులే తాత్కాలికంగా మట్టి పోసుకొని బాగు చేసుకుంటున్నా వర్షం వస్తే మళ్లీ మట్టి కొట్టుకుపోయి యదాతథంగా ఉంటున్నట్లు చెపుతున్నారు. కల్వర్టు నిర్మాణ సమయంలో వరద ఉధృతి అంచనాకు తగినట్టుగా పైపులు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి మీదుగా మచ్చర్ల నుండి పాతమచ్చర్ల, బేతంచర్ల, కొమురంభీంనగర్, ఊట్ల, మట్టెవాడకు వెళ్లే వారితో ఈ రోడ్డు ప్రతినిత్యం బిజీగానే ఉంటుంది. ఇక ప్రతి సంవత్సరం సంక్రాంతికి మచ్చర్ల అటవీ ప్రాంతంలోని దేవునిగుట్ట వద్ద జరిగే జాతరకు పెద్దెత్తున జనం తరలివెళ్లే రోడ్డు కూడా ఇదే. మరో వారం రోజుల్లో జాతర ప్రారంభం కానుండగా రోడ్డు కోతకు గురై బొందగా మారిన చోట ప్రమాదం పొంచి ఉందని, అధికారులు రోడ్డు దుస్థితిపై దృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని మద్రిమిట్ట గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు



సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.10 లక్షలతో గ్రామ పాఠశాల ప్రాంగణంలో ఈ అంగన్వాడీ భవనం నిర్మిస్తుండగా నిర్మాణ పనులకు సర్పంచ్ బానోతు పున్నంచందర్ ఆధ్వర్యంలో సోమవారం శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, సిడిపిఓ నీలిమ, సూపర్వైజర్ కళావతి, ఎస్ఎ జయకృష్ణ, పంచాయతి కార్యదర్శి మధు, తాటి సునిల్, ఎస్డి కరీం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి ప్రాథమిక పాఠశాలను ఆ గ్రామ సర్పంచ్



దారావత్ రాజు సోమవారం సందర్శించారు. హెచ్ఎం నమ్మాళ్వార్‌తో మాట్లాడి పాఠశాల స్థితిగతుల గురించి, ఉపాధ్యాయుల పనితీరు గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. అనంతరం హెచ్ఎం ఆధ్వర్యంలో సర్పంచ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, ఉదయ్‌కిరణ్, ప్రవీణ్, రాములు, పంచాయతి కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

# గుండెంగలో పిహెచ్‌సికి ప్రతిపాదన

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలో కొత్తగా మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు వెళ్లాయి. ఈమేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సోమవారం అసెంబ్లీలో ఈ ప్రస్తావన తెచ్చారు. నియోజకవర్గంలో కొత్తగా రెండు పిహెచ్‌సిలు మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అందులో ఒకటి జంగిలిగొండ కాగా రెండవది గుండెంగ. మండలంలో ప్రస్తుతం రెండు పిహెచ్‌సిలు కొనసాగుతుండగా జనాభా దామాషా, మండల పరిధి గ్రామాల సంఖ్య ఆధారంగా మరో పిహెచ్‌సి కూడా అవసరమన్న ప్రతిపాదనలు గత కొంతకాలంగా వినిపిస్తుండగా గుండెంగలో పిహెచ్‌సి ఏర్పాటు చేయాలంటూ సోమవారం అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణిలో 47 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 47 దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం శాఖల వారిగా 350 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ వచ్చే వారంలోపే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నారని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. చాలా శాఖల్లో పెండింగ్ అధికంగా ఉందని, దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతలను దర్శించుకొని మొక్కులు

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క జాతర ప్రాంగణాన్ని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతర పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయన వనదేవతలను దర్శించుకొని మొక్కుకున్నారు. ఈ ప్రాంతంపై సమ్మక్క సారాలమ్మ దేవతల చల్లని చూపు ప్రసరించాలని, అభివృద్ధికి వనదేవతల దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.






# జాతీయ సమైక్యతకు వేదికగా కాళేశ్వరం పాఠశాల

**-తెలంగాణ - హర్యానా సంప్రదాయాల కలబోత..**

**-మురిపించిన హర్యానా వంటకాలు..**

**అలరించిన విద్యార్థుల వేషాధరణ**

**-ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం..**

మహదేవపూర్, జనవరి 5, ప్రభాతవార్త

పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన కాళేశ్వరం పీఎంశ్రీ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని సోమవారం ఉన్నత



ప్రమాణాలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ – హర్యానా రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిలిచింది. హర్యానా రాష్ట్ర ప్రజల భాష, సంప్రదాయాలు, జీవన శైలిని విద్యార్థులకు అనుభవాత్మకంగా తెలియజేశారు. 60 రకాల హర్యానా సంప్రదాయ వంటకాలతో ప్రదర్శన ఏర్పాటు చేయడం విశేషంగా నిల్చింది. హర్యానా సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమానికి సాంస్కృతిక వైభవాన్ని అద్దారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ కార్యక్రమ ఇంచార్జ్ హిందీ పండిట్ టి.శిరీషను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సమష్టిగా పాల్గొని కార్యక్రమ విజయానికి తోడ్పాటును అందించారు. జాతీయ సమైక్యతను విద్యా స్థాయిలో పటిష్టం చేసే ఆదర్శ కార్యక్రమంగా ఇట్టి కార్యక్రమం నిల్చింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిల్వలు ఉంచితే కఠిన చర్యలు

**-జిల్లా వ్యవసాయాధికారి బాబురావు**

**ఎరువుల దుకాణాలపై డిఏఓ మెరుపు దాడి**

**-రికార్డులు తనిఖీ, నిల్వల పరిశీలన**

**-కొయ్యూరు, వల్లంకుంటలో యూరియా పంపిణీని పర్యవేక్షణ**

మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండలంలోని ఎరువుల దుకాణాల్లో జరుగుతున్న యూరియా పంపిణీని, రికార్డులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా కొయ్యూర్‌లోని మన గ్రోమోర్ సెంటర్, వల్లంకుంటలోని హెచ్ఏసీఏ(హకా) కేంద్రం, రాజరాజేశ్వర ఫెర్టిలైజర్స్ తదితర విక్రయ కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా డిఏఓ



మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను, స్టాక్ రిజిష్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంపిణీలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీలర్లకు సూచించారు.

-ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

ఎవరైనా డీలర్లు యూరియాను అక్రమంగా నిల్వ ఉంచినా(హోర్డింగ్), కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎంఆర్పీ ధర కంటే ఎక్కువకు విక్రయించినా చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే డిఫాల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు కొనుగోలు చేయాలని కోరారు.

# సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సీఎం క్రీడా పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహణపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఫిజికల్ డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు గ్రామ స్థాయిలో ఈ నెల 17వ తేదీ 22వ తేదీ వరకు, మండల స్థాయిలో ఈ నెల 28 నుండి 31వ తేది వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 14వ తేది వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగే ఈ సీఎం కప్ క్రీడా పోటీలలోసబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలకు, పురుషులు స్త్రీలకు ఖో ఖో, కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడా కారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో అన్ని మండలాల్లో టార్చి రిలే



కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎంపీడీవోలను, ఎంఈఓ లను, పీడీలను ఆదేశించారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదైన వారు మాత్రమే క్రీడా పోటీల్లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, యువజన సర్వీసులు శాఖ సిబ్బంది శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకై దిక్సూచి

**- అధికారులు సమన్వయంగా పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వివిధ రకాల వైద్యపరీక్షలను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.జనగామ జిల్లా విద్యార్థుల ఆరోగ్య సమగ్రాభివృద్ధి దిశగా జరుగుతున్న దిక్సూచి కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, అనారోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను ఒకే వేదికపై సమన్వయంతో అందించడమే దిక్సూచి కార్యక్రమం ప్రధానలక్ష్యం అని తెలిపారు.విద్య, ఆరోగ్య, సంక్షేమశాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.దిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం,




పోషణస్థితి, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేకదృష్టి సారించి, అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు.ఆర్‌బీఎస్‌కె, పీహెచ్‌సీఎస్ ఇతర ఆరోగ్య విభాగాల సేవలను విద్యాసంస్థలతో అనుసంధానంచేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా మొత్తం 15,193విద్యార్థులకు గాను 14478మంది పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డ్స్ ఇచ్చారని, ఇందులో 1210మందికి జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందన్నారు.ఈనెల 12వ తేదీలోగ మిగిలిన విద్యార్థులందరికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, ప్రతిరోజు విద్యాసంస్థలలో విధిగా ఉదయం సాయంత్రం 15నిముషాలు అనేమియా పీరియడ్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేసి పిల్లల ఆరోగ్యం హెల్త్ కార్డుల జారీపై చర్చించాలని, మందులను స్టాక్ఎంట్రీ చేయాలని, విద్యార్థులకు అందించే మందుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు వైద్యపరీక్షల నిర్వహించి సమస్యలు గుర్తించి చికిత్స చేపట్టాలని, తదనుగుణంగా మందులు అందించాలని తెలిపారు. ఆరోగ్య, విద్యాశాఖ దిక్సూచి పథకాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.విద్యార్థులను రోగాలబారిన పడకుండా టీచర్స్ బాధ్యతగా తీసుకోవాలని స్పష్టంచేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.మరోమూడు నెలల్లో పూర్తిస్థాయిలో పురోగతి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డా.కె.మల్లికార్జున రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, సంబంధిత జిల్లా సంక్షేమ అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓఎస్/సిఓఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కె వైద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రీ-మెట్రిక్ హాస్టళ్ల వార్డెన్లు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా సాగిన భూసేకరణ గ్రామ సభ

**-విలాసాగర్, ధర్మసాగర్ రైతులతో డిప్యూటీ కలెక్టర్ సమావేశం**

**-23.26 ఎకరాల భూసేకరణపై విలాసాగర్ క్లస్టర్‌లో గ్రామ సభ**

కాటారం, జనవరి 5, ప్రభాతవార్త

కాటారం మండల పరిధిలోని ఆదివారంపేట సిస్టర్న్ నుండి డిస్ట్రిబ్యూటరీలు(వితరణ కాలువలు), మైనర్ కాలువల తవ్వకం కోసం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా సోమవారం విలాసాగర్ గ్రామ పంచాయతీలో విలాసాగర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, అధికారులతో కలిసి ప్రత్యేక గ్రామ సభను



నిర్వహించారు. సభలో విలాసాగర్ గ్రామానికి చెందిన 3.36 ఎకరాలు, ధర్మసాగర్ గ్రామానికి చెందిన 19.30 ఎకరాలు కలిపి మొత్తం 23.26ఎకరాల భూమిని సేకరించడంపై చర్చించారు. కార్యక్రమంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రమేష్ పాల్గొని భూమి కోల్పోతున్న రైతులకు ప్రాజెక్టు ప్రాముఖ్యతను, పరిహారానికి సంబంధించిన వివరాలను వివరించారు.

**-అధికారుల సమక్షంలో చర్చ..**

గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిబ్బందితో, కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు, కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్, కాటారం గిర్దావర్ వెంకన్న, సర్వేయర్ వినయ్, ఏఈ, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. భూమి కోల్పోతున్న రైతులు తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలువల నిర్మాణం ద్వారా సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం అంతా సజావుగా సాగిందని, రైతుల సమక్షంలో భూసేకరణ ప్రక్రియపై స్పష్టతనిచ్చామని అధికారులు తెలియజేశారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు సమాచారం నిమిత్తం సమర్పించడం జరిగిందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజలను కలెక్టర్ అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతనోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉన్నానని కంబాలపల్లి పాఠశాలలో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్‌లోని జగ్జీవన్‌రాం నగర్ కాలనీకి చెందిన అనంతుల కళ్యాణి తనకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని అట్టి ఇల్లును ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం నాయకపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు కోడి స్రావంతి తనకు వికలాంగుల సర్టిఫికేట్ వచ్చి 3సంవత్సరాలు అవుతుందని ఇప్పటి వరకు పెన్షన్ పొందలేదని వెంటనే పెన్షన్ మంజూరు చేయించాలని కోరారు. మొత్తం 72దరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మధుసూదనరాజు, పురుషోత్తం, కిరణ్‌కుమార్, నర్సింహామూర్తి, మరియన్న, హరిప్రసాద్, శ్రీనివాస్, దేశిరాం నాయక్, శ్రీమన్నారాయణ, కృష్ణవేణి, శ్రీనివాస్, సబిత, రమేష్, రజిత, విజయ, పవన్‌కుమార్, మదన్‌గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి

**-వార్త పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి టౌన్, జనవరి 5, ప్రభాతవార్త

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వార్త పత్రిక వారధిగా నిలవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షి ంచారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 'వార్త' దినపత్రిక వార్షిక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించడంలో 'వార్త' దినపత్రిక ముందు వరుసలో ఉందని అభినందించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకువెళ్లేందుకు 'వార్త' దినపత్రిక దోహదపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు చిట్టచివరి లబ్దిదారునికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు పత్రికలు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గణపురం తహసిల్దార్ సత్యనారాయణ, వార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఇంచార్జ్ గైని రమేష్, స్టాఫ్ రిపోర్టర్ వనం విజయ్ కుమార్, ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## మేకల హర్షినిని అభినందించిన మేకల వంశస్థులు

**హసన్ పర్తి, జనవరి 5, ప్రభాతవార్త.**

పేద కుటుంబంలో జన్మించినప్పటికీ చదువుపై ఉన్న శ్రద్ధతో కష్టాన్ని ఇష్టంగా చేసుకొని వైద్య విద్యలో రేడియాలోజీ లో పీజీ సీటు సంపాదించిన హసన్ పర్తి డివిజన్ కు చెందిన మేకల హర్షిని నీ గ్రామానికి చెందిన మేకల వారి వంశ వేదిక అధ్యక్షుడు మేకల యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ లు హాజరై హారిని కి అభినందనలు తెలిపారు. హర్షిని తండ్రి మేకల రమేష్ ఆటో డ్రైవర్ అయినప్పటికీ హర్షినిని చదువులో ఎంతో ప్రోత్సహించేవాడని వారు గుర్తు చేశారు. కర్నూల్ మెడికల్ కాలేజీలో ఎండి రేడియాలజిస్ట్ సీటు సాధించినందున హర్షిని అభినందించి శుభాకాంక్షలు తెలిజేస్తు, హర్షిణి వైద్యరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పేదలకు తనదైన రీతిలో



వైద్య సేవలు అందించాలని మేకల వంశ వేదిక అధ్యక్షుడు యుగేందర్ కోరాడు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు ఆత్మ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్ర మోహన్ , ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ , మేకల హరిశంకర్ , మేకల ప్రకాష్ , శోభన్ , రాజేందర్ , శంకర్ లతోపాటు మేకల వారి వంశవేదిక కమిటీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## నాటు సారా తాగి 30 వ పడి లోనే ముసలితనం

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 05**

రాయపర్తి మండల కేంద్రంలోని సామాన్య ప్రజలను బలితీసుకుంటున్నా గుడుంబాను (నాటుసారా ) అరికట్టాలి అని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి వినతిపత్రం అందచేసిన యువ రాయపర్తి గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మడం వలన యువత ఈ గుడుంబాకు బానిసలై పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది అందువల్ల చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయి ఎంతోమంది మహిళలు వితంతువులు అవుతున్నారు, ఈ గుడుంబా వల్లన అనేక మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారుతున్నారు, రాయపర్తి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలను బలితిసుకుంటున్నా ఈ గుడుంబా( నాటుసారా) మహమ్మారిని పై అధికారుల దృష్టికి తిసుకెళ్లి వెంటనే అరికట్టి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దళితరత్న ఐత సంపత్ మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహుమూద్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు గారే వెంకటస్వామి యువజన సంఘాల నాయకులు గారే నరేష్ మరియు గారే విష్ణు, ఐత రఘువరున్ మరియు ఐత గౌరీ రాకేష్ మరియు ఐత గౌరీ సతీష్ తతితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ విద్య కై విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహిచాలి

**జనవరి 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు ) తెలంగాణ రాష్ట్ర 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం హనుమకొండ ఏకశిలా పార్క్ నుండీ కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్!! సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభ లో పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య వక్తలుగా పి.డి.ఎస్.యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి.ప్రసాద్,సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళ సంఘం జాతీయ నాయకులు వి.సంధ్య లు మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యూ అర్థం శతాబ్దం పై గా తెలుగు రాష్ట్రాలల్లో విద్యార్థుల గొంతుగా సమరశీల పోరాటాలను నిర్వస్తూ విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తుంది అన్నారు. జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉన్నదనీ, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు తీవ్రమైపోతున్నదని అదే విధంగా దేశ పౌరుల భవిష్యత్తు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేసే భాజపా విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులందరికీ సమానమైన,నాణ్యమైన విద్య




అందించడం ద్వారానే సమాజం పురోగతి చెందుతుందని అందుకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు సంస్థ మరింత తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన ప్రాసంగీకత ఉన్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. పి.డి.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, పి.డి.ఎస్.యూ జె.ఎన్.యు నాయకులు సౌరవ్, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.భాస్కర్,ఎం.వినోద్, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, జన్నారాపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్, మంద నవీన్, సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆర్.గౌతమ్ కుమార్, జి.మస్తాన్, జగజెంపుల తిరుపతి, డి.ప్రణయ్ కుమార్, కే.శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికారి కె. రానా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్రాష్ట్ర నాయకులు మాదారపు నాగరాజు, తీగల శ్యామ్, ఎస్.కె.ఆసిఫ్, కే.ఝూన్సీ, దీపాలక్ష్మి ౖ, గడ్డం గౌతం, రెడ్డి చరణ్,గణేష్, శ్రీనివాస్, పుల్లూరి సింహాద్రి, పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి

**జనవరి 5, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ ఉద్యమకారుడు, వరంగల్ పశ్చిమ నియోజవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చాగంటి రమేష్ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై అభిమానాన్ని చాటుకున్నారు. అయ్యప్ప స్వామి మాల ధరించి 101 రోజు పూర్తి అయినా సందర్భంగా ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. పంబా నుంచి అయ్యప్ప సన్నిధానం వరకు చిన్న పాదంతో వెళుతున్న మార్గంలో తెలంగాణ రాష్ట్రా నికి మళ్లీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మళ్లీ భారీ మెజారితో దాస్యం వినయ భాస్కర్ గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి మంత్రి కావాలని ఆకాంక్షి స్తూ నెత్తిన ఇరుముడితో చేతిలో ఫ్లెక్సీ తో ఇరుముడి సమర్పించేందుకు వెళ్లారు. పంబా నుంచి అయ్యప్ప సన్నిధానం వరకు చేరుకొని మొక్కలు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రోజ్ సంపత్, పలువురు అయ్యప్ప స్వాములు ఉన్నారు.



## జయగిరి లో కొత్త పంచాయతీ

**హసన్ పర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త.**

ఇటీవల జరిగిన జయ గిరి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పరోక్షంగా ఎన్నుకోబడే ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంలో ప్రస్తుతం ఉన్న ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తనవైపు తిప్పుకొనుటకు వేలంపాటలో ఏడు లక్షల రూపాయలు ఇచ్చుటకు ఒప్పుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సోమవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో వార్డు సభ్యులు ఉప సర్పంచ్ ని డబ్బుల కోసం నిలదీయగా ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో వార్డు సభ్యులకు, ఉప సర్పంచ్ కి కొంతసేపు తీవ్రస్థాయిలో చర్చ జరగడంతో సమావేశంలో ఉన్న సర్పంచ్ కలగజేసుకుని ఇద్దరిని శాంతపరిచి సమావేశాన్ని కొనసాగించడం జరిగింది. దీంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పర్వంలో గ్రామంలో కొత్త పంచాయతీ మొదలైనట్లు గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో కొత్త పాలకవర్గం వ్యక్తిగత దూషణలు మానుకొని గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కొండాపురం గ్రామంలో దారుణ హత్య

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 05**



రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన మత్స్యకార కార్మికుడు, కొండ వీరస్వామి చేపలు పట్టేందుకు కుంటలోకి వెళ్లి దారుణ హత్యకు గురయ్యారు. వయస్సు సుమారు 55 నుంచి 60 మధ్యలో ఉంటుంది. కొండవీరస్వామికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా అందరి వివాహమైనట్లు తెలియజేశారు. హత్యకు గల కారణాలను తెలుసుకొని స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, పరిశీలించి తొందర్లోనే నిందితులను పట్టుకుంటామని తెలియజేశారు.

## ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ కల్పన

**భీమదేవరపల్లి: జనవరి 5 (ప్రభాతవార్త)**

పేద ధూంధాం కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి న్యాయం చేసిందని భీమదేవరపల్లి మండలం చెందిన ధూమ్ దాం నిరుద్యోగ కళాకారుడు కనకం వెంకట్ . తెలంగాణ ఉద్యమ సమయంలో నిరుద్యోగులుగా మిగిలిపోయిన పేద ధూం ధాం కళాకారులను ఆదుకోవాలని గత 12 ఏండ్లుగా సాగు తున్న పోరాటానికి ప్రజా ప్రభుత్వం న్యాయం చేసింద న్నారు. ఇచ్చిన మాట ప్రకారం జీవో ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేసి కళాకా రులకు ఉపాధి, ఉద్యోగ అవకా శాలు కల్పించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, చైర్మన్ వెన్నెల గద్దర్తో పాటు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, నిరుద్యోగ కళాకారుల పక్షాన సహకరించినందుకు ఉద్యమ కళాకారులు కవి గాయకులు నేర్నాల కిషోర్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి.

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేకాధికారులు నెలలో రెండు సార్లు తప్పని సరిగా తనిఖీ చేయాలని, టీచర్లు లేకుండా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వినాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం అనంతరం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) తప్పనిసరిగా ఉండాలని దానికి సంబంధించిన తాళం ప్రత్యేక అధికారి వద్ద మాత్రమే ఉండాలన్నారు. వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను పర్యవేక్షి ంచాలన్నారు. వసతి గృహాల్లో ప్రధానంగా విద్యా, ఆరోగ్యం, శానిటేషన్ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా పరిశీలించాలన్నారు. వసతి గృహాల తనిఖీ సందర్భంలో మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి బోజనం చేయాలన్నారు. వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్ఓలు, ఆర్పీలు డోర్టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టానలన్నారు. నల్కైబె సంవత్సరముల పైబడిన, నలబ్కై సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.